నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శుక్రవారం 22, మార్చి 2024 | 16 పేజీలు





**రంజాన్ వేళలు**

ఇఫ్తార్
సా॥ 06 : 34
సహర్
ఉ॥ 05 : 04

## ముగిసిన యాదాద్రి బ్రహ్మోత్సవాలు


- వైభవోపేతంగా డోలోత్సవం
- శ్రీస్వామి వారి సేవలో తరించిన భక్తజనం
- మంత్రముగ్ధులను చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు

9లో...



# అసలే డిప్యూటేషన్..

## ఆపై మూడు మండలాల బాధ్యతలు



- జిల్లా దాటి విధులు
- పంచాయతీరాజ్‌శాఖలో విచిత్రం
- గుడ్లప్పగించి చూస్తున్న అధికార యంత్రాంగం

భువనగిరి, ప్రభాతవార్త : నేతల అండదండలు ... ఉన్నతాధికారుల ఆశీస్సులు ఉంటే చాలు .. ఏకంగా జిల్లా దాటి అయినా విధులు నిర్వహిస్తున్నా ఓ ఇంజనీరింగ్ అధికారి వ్యవహారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాలలోకి వెళితే .. సూర్యాపేట జిల్లా నాగారం మండలంలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఏఈగా విధులు నిర్వహించాల్సిన అధికారి తన సబ్ డివిజన్ కాకపోయినా ఏకంగా జిల్లా పరిధి దాటి మూడు మండలాల ఇంచార్జ్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న తీరు ఇంజనీరింగ్ శాఖ అధికారుల్లోనే తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అడ్డగూడూరు మండలంలో ఇంచార్జ్ పంచాయతీరాజ్ ఏఈగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ తన వాస్తవ పోస్టింగ్ ప్రదేశంలో విధులు నిర్వహించకుండా యాదాద్రి జిల్లా పరిధిలోని గుండాల, మోటకొండూర్ మండలాల్లో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ఏఈగా విధులు నిర్వహిస్తుండడం గమనార్హం.

2వ పేజీలో...

# తగ్గిన వరి దిగుబడి

- కష్టాల ఊబిలో రైతన్న
- పంట నష్టంపై సర్వే ప్రారంభించిన ప్రభుత్వం
- ఎకరానికి రూ.10వేలు నష్టపరిహారం ఇవ్వాలంటున్న రాజకీయ పక్షాలు



వివరాలు 2లో..

ప్రభాతవార్త, సూర్యాపేట : ఈ ఏడాది వరి సాగు చేసిన రైతులకు కడగండ్లే మిగిలాయి. ఆరు గాలం కష్టించి వరి సాగు చేయగా వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడం, తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులు నష్టపోయి అప్పుల ఊబిలో కూరుకుపోయారు. వానాకాలం సీజన్‌లో సైతం ఆశించిన దిగుబడి రాక నష్టపోయిన రైతాంగానికి యాసంగి సీజన్‌లో మరింత గట్టు పరిస్థితిని ఎదుర్కొన్నారు. వ్యవసాయ బావులు, బోర్ల కింద సాగు చేసిన వరి పైర్లు దెబ్బతినలేదు. కాకపోతే పంట దిగుబడి తగ్గింది. యాసంగిలో సాగర్ ఎడమ కాలువ కింద వందలాది ఎకరాలు బీడులుగా ఉన్నాయి. సాగర్ నీళ్ళు విడుదల చేయకపోవడంతో ఆ పరిస్థితులు రైతులకు అనుకూలించలేదు.

## మంత్రి మాట

# భే ఖాతర్..

- మారని మిల్లర్ల తీరు
- కొనసాగుతున్న మిల్లర్ల సిండికేట్
- అధికారుల పర్యవేక్షణ లోపం
- రైతుల పాలిట శాపం
- రోజు రోజుకు తగ్గుతున్న ధాన్యం ధరలు

మిర్యాలగూడ, ప్రభాతవార్త : సాగర్ అయకట్టు ఎడమకాల్వ కింద యాసంగిలో సాగు చేసిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో మిల్లర్లు సిండికేట్‌గా ఏర్పడి రోజు రోజుకు ధరలు తగ్గిస్తున్నప్పటికి పట్టించుకునే నాథుడు కరువయ్యారని పలువురు రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ధాన్యం విక్రయాలపై రైతులు పడుతున్న అవేదనను 'వార్త' దినపత్రికలో ప్రచురిస్తున్న వరుస కథనాలతో స్పందించిన రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బుధవారం మిర్యాలగూడలో జరిగిన పలు ప్రైవేట్ కార్యక్రమాల్లో పాల్గొన్న సందర్భంగా పలు మిల్లుల వద్ద అగిన ధాన్యం ట్రాక్టర్లను పరిశీలించి రైతులతో

2లో...



## అక్రమంగా మట్టి

# దందా



ట్రక్కు మట్టికి రూ.550 వసూలు

2లో...

### తెరవెనుక రాజకీయ నేతల హస్తం ఉన్నట్లు ఆరోపణలు

### చోద్యం చూస్తున్న రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులు

హుజూర్‌నగర్‌టౌన్, ప్రభాతవార్త : చెరువు మట్టిని అక్రమంగా తరలించడమే గాకుండా ట్రక్కు మట్టిని రూ.550లకు పట్టణంలోని గృహ సముదాయాలకు విక్రయిస్తూ అక్రమార్జనకు తెరలేపారు దళారీలు. హుజూర్‌నగర్ పట్టణంలోని మట్టపల్లి రోడ్డులో గల అవిరేణికుంట చెరువు మట్టిని ఎటువంటి అనుమతి లేకపోయినా యధేచ్చగా గత కొన్నిరోజుల నుంచి ట్రాక్టర్ల సహాయంతో అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు. గత కొన్నిరోజుల నుండి మట్టి తరలింపు పనులు జరుగుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారు.

## హుజూర్‌నగర్‌లో

# విద్యకు పెద్దపీట

- ఐటిఐ కళాశాల నిర్మాణానికి రూ.41.28 కోట్లు మంజూరు
- విద్యార్థులకు సాంకేతిక విద్య పొందే అవకాశం



2లో...

హుజూర్‌నగర్‌టౌన్, ప్రభాతవార్త : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ వంద రోజుల్లోనే హుజూర్‌నగర్‌లో కోట్ల రూపాయల అభివృద్ధి పనులతోపాటు విద్యార్థులకోసం ఐటిఐ కళాశాల ఏర్పాటుకు రూ. 41.28 కోట్లు మంజూరు చేసినట్లు పౌరసరఫరాలు, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. హుజూర్‌నగర్‌కు మంజూరైన ఐటిఐ కళాశాలలో ఏటా 110 మంది విద్యార్థులకు లాభం చేకూరేలా ప్రభుత్వం ఐటిఐ కోర్సులు ఏర్పాటుకు చర్యలు చేపట్టనుందని ఆయన తెలిపారు.

# అసలే డిప్యూటేషన్

మొదటి పేజీ తరువాయి

వాస్తవంగా ఇంజనీరింగ్ అధికారుల ఖాళీలు ఏర్పడితే ఏ జిల్లాలో అయితే ఇంజనీరింగ్ అధికారిగా విధులు నిర్వహిస్తున్నారో అదే జిల్లా పరిధిలో డిప్యూటేషన్ బాధ్యతలు నిర్వహించాల్సి ఉంది. కాగా అడ్డగూడూరు ఇంచార్జ్ ఏఈగా విధులు నిర్వహిస్తున్న ఏఈ శ్రీనివాస్ మాత్రం ఏకంగా జిల్లా పరిధి దాటి మూడు మండలాలకు ఇంచార్జ్ ఏఈగా విధులు నిర్వహిస్తుండడంతో ఆ శాఖలో పనిచేస్తున్న ఇంజనీరింగ్ శాఖ అధికారులే జీర్ణించుకోలేక పోతున్నారు. వాస్తవంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో మోత్కూరు, ఆలేరు, భువనగిరి, చౌటుప్పల్, రామన్నపేట, యాదగిరిగుట్ట సబ్ డివిజన్‌లో కేంద్రాలు ఉన్నాయి. వీటి పరిధిలో 17 మండలాల్లో ఇంజనీరింగ్ విధులు నిర్వహించాల్సి ఉండగా .. ప్రస్తుతం 12 మంది ఏఈలు మాత్రమే ఉండడంతో ఒకరిద్దరు ఏఈలకు మాత్రమే పక్క మండలాలను అదనపు బాధ్యతలు అప్పగించారు. కాగా .. సూర్యాపేట జిల్లాలోని నాగారం మండలానికి చెందిన పంచాయతీరాజ్ ఏఈను యాదాద్రి జిల్లాలోని అడ్డగూడూరు, గుండాల, మోటకొండూర్ మండలాలకు అదనపు ఇంచార్జ్ ఏఈగా బాధ్యతలు అప్పగించడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటని పలువురు ప్రజాప్రతినిధులు ప్రశ్నిస్తున్నారు. ఇంజనీరింగ్ శాఖ నిబంధనలకు విరుద్ధంగా జిల్లా పరిధిని దాటి ఏకంగా డిప్యూటేషన్‌పై వచ్చిన ఏఈకే అదనంగా మరో రెండు మండలాలను ఇంచార్జ్ బాధ్యతలను అప్పగించడం వెనుక ఉన్న వ్యవహారంపై విచారణ జరిగితే మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు లేకపోలేదు. ఇప్పటికైనా సంబంధిత అదికారులు నిబంధనలను తుంగలో తొక్కి డిప్యూటేషన్‌పై జిల్లా పరిధి దాటి వచ్చి ఏకంగా మూడు మండలాల ఇంచార్జ్ ఏఈ బాధ్యతలు నిర్వహిస్తున్న అధికారిపై ఏ మేరకు స్పందిస్తారో వేచి చూడాల్సి ఉంది. వాస్తవంగా యాదాద్రి జిల్లాలో పీఎంజీఎస్‌వై కింద 16 పనులు రూ.4176లక్షల పనులు, సీఆర్ఆర్ రూ.2021 -2022 కింద ఆరు పనులు, 2022 -2023 రెండు పనులు, 2023-2024 కింద 36 పనులు, ఎంఆర్ఆర్ కింద 50 పనులు, ఎస్‌డీఎఫ్ కింద 17 పనులు, 15వ ఆర్థిక గ్రాంట్ కింద 118 పనులు, మినరల్ గ్రాంట్ కింద 373 పనులు, రూర్ పార్ట్ కింద 66 పనులు, ఆర్‌జీఎస్‌ఏ కింద 5 పనులు, వక్ఫ్‌బోర్డ్ స్కీం కింద 38 పనులు, సీబీఎఫ్ కింద 46 పనుల చొప్పున జిల్లాలో ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణలో మంజూరయ్యాయి. కోట్లాది రూపాయలను మంజూరు చేసి స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామాల్లో నెలకొన్న మౌళిక సమస్యల పరిష్కారానికి పెద్ద పీట వేస్తుంటే ఒకే అధికారికి మూడు మండలాల అదనపు బాధ్యతలు అప్పగిస్తే ఎలా పురోగ అభివృద్ధి సాధిస్తాయని, జిల్లా పరిధిలోని కీలక శాఖ ఉన్నతాధికారి వాపోయారు. ఇప్పటికైనా పక్క జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి జిల్లాలో రాళ్ళుగా ఏర్పడ్డ ఇంజనీరింగ్ అధికారుల ఖాళీలను సకాలంలో భర్తీ చేయడంతో పాటు జిల్లా పరిధి దాటి ఇతర జిల్లాలో డిప్యూటేషన్‌పై వచ్చి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న వ్యవహార శైలిపై ఆ శాఖ జిల్లా ఉన్నతాధికారులు ఏ మేరకు స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

# తగ్గిన వరి దిగుబడి

మొదటి పేజీ తరువాయి

దీంతో సాగు చేసిన వరి పైర్లు ఎండిపోయాయి. పశువుల మేతకు కూడా ఉపయోగపడని పరిస్థితి నెలకొంది. ఈ ఏడాది ఈ రకమైన విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటామని రైతులు ఊహించలేదు. తీవ్ర వర్షాభావ పరిస్థితులు వాతావరణంలో మార్పు ఫలితంగా వరిపైర్లకు తెగుళ్ల సోకాయి. ఎన్ని రకాల మందులను పిచికారి చేసినప్పటికి తెగుళ్ళు అదుపులోకి రాలేదు. పెట్టుబడి పెరిగిందే తప్ప ఆశించిన ప్రయోజనం కలుగలేదని రైతులు అంటున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా రైతాంగ పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. ఎకరానికి 25 బస్తాల వరకు ధాన్యం దిగుబడి వచ్చిందని రైతులు పేర్కొంటున్నారు. 35 నుంచి 40 బస్తాలు దిగుబడి వస్తుందని, ఆశించిన రైతాంగానికి నిరాశనే ఎదురైంది. ప్రభుత్వం కూడా నేటికి ధాన్యానికి గిట్టుబాటు ధర ప్రకటించలేదు. రైతులు మధ్య దళారీలను ఆశ్రయించక తప్పడం లేదు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు కూడా ప్రారంభించకపోవడంతో మధ్య దళారీలను ఆశ్రయిస్తున్నారు. దీంతో రైతులు మరింత నష్టపోతున్నారు. గత నాలుగైదు సంవత్సరాలుగా ఎప్పుడు ఈ రకమైన పరిస్థితులను చవి చూడలేదని రైతులు అంటున్నారు. వరి కోతలు ఊపందుకున్నాయి. కూలీల కొరత కారణంగా యంత్రాలను ఉపయోగించి వరి కోతలు కొనసాగిస్తున్నారు. ఎండ వేడిమికి కూలీలు వరి కోతలు కోసేందుకు ముందుకు రావడం లేదు. దీంతో యంత్రాలపై ఆధారపడక తప్పడం లేదు. పెట్టిన పెట్టుబడి కూడా పూడే పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు. వానాకాలం సీజన్‌లో కొంత మేరకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నప్పటికి యాసంగి సీజన్‌లో మాత్రం వర్షాభావ పరిస్థితులు రైతులను నట్టేట ముంచాయంటున్నారు. వేల రూపాయలు వెచ్చించి బోర్లు, బావులు నిర్మాణం చేపట్టినప్పటికి భూగర్భ నీటిమట్టం అడుగంటి పోవడంతో సక్రమంగా నీరు సరఫరా జరగక వరి పైర్లు ఎండిపోయాయి. బోర్ల బావుల నిర్మాణంతో ఆర్థిక భారం పడిందే తప్ప రైతులకు మాత్రం ప్రయోజనం కలుగలేదు. ఈ క్రమంలో రైతులు మరింత అప్పుల ఊబిలోకి నెట్టివేయబడ్డారు. ఈ యాసంగిలో రైతులు విపరీతంగా బోర్ల, బావుల నిర్మాణం చేపట్టారు. ఇదిలా ఉండగా అకాల వర్షాలు, వడగండ్ల వానకు దెబ్బతిన్న వరిపైర్లు జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం గురువారం సర్వే ప్రారంభించింది. గ్రామాల్లో వ్యవసాయ శాఖ అధికారులు సర్వే చేస్తున్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు జరిగిన పంట నష్టంపై సర్వే చేపట్టారు. సర్వే పూర్తి అయిన అనంతరం నివేదిక రాగానే నష్టపరిహారం మంజూరు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది. రైతాంగాన్ని ఆదుకునేందుకు అన్ని విధాల సాకారం అందిస్తామని ప్రభుత్వం పేర్కొంది. ఈ క్రమంలోనే పంట నష్టం అంచనా వేసేందుకు సర్వే ప్రారంభించారు. అదేవిధంగా ఈ యాసంగిలో వరి సాగు చేసి వర్షాభావ పరిస్థితుల కారణంగా వరిపైర్లు ఎండిపోయి రైతులు నష్టపోయారు. జరిగిన నష్టాన్ని అంచనా వేసి పరిహారం అందజేయాలని పలు రాజకీయ పక్షాల నాయకులు కోరుతున్నారు. ఎకరానికి రూ.10వేలు నష్టపరిహారం మంజూరు చేయాలని, రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం కూడా ఈ విషయంలో ప్రత్యేక చొరవ చూపాలని కోరుతున్నారు. పంట రుణాలను కూడా మాఫీ చేయాలని, రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# మంత్రి మాట భే ఖాతర్

మొదటి పేజీ తరువాయి

మాట్లాడారు. రైతుల సమస్యలు విన్న అనంతరం అయన జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి, సంబంధితశాఖ అధికారులకు ధాన్యం కొనుగోళ్లలో మిల్లర్లు ప్రదర్శిస్తున్న అలసత్వంపై సీరియస్‌గా స్పందించి ధాన్యం ధరల నిర్ణయంలో రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదని, అవసరమైతే నిర్లక్ష్యంగా వ్యవహరించే మిల్లులను సీజ్ చేస్తామని చెప్పినప్పటికీ అయన మాటలు అమలు కాకపోవడంతో గురువారం మిర్యాలగూడ పట్టణ పరిసర ప్రాంతాల్లోని పలు మిల్లుల వద్ద పదుల సంఖ్యలో ధాన్యం ట్రాక్టర్లు నిలిపి రైతులు నిరీక్షిస్తున్నారు. మహేంద్రచింటూ వంగడంతో తాలు, పచ్చగింజ పేరుతో రైతులను ఇబ్బంది పెడుతూ రూ.2000లకు మాత్రమే ధాన్యాన్ని కొనుగోలు చేయడంతో రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది ఇదే సీజనల్లో ధాన్యం కొనుగోళ్లపై అప్పటి జిల్లా పోలీస్ అధికారి ఏవి రంగనాథ్ ప్రత్యేక చర్యలు చేపట్టి మిల్లర్ల వద్ద పోలీలను మెహరించి రైతులకు అన్యాయం జరగకుండా చూశాడని, ఇప్పుడు ధాన్యం విక్రయాలలో రైతులు పడుతున్న ఇబ్బందుల దృష్ట్యా స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్) స్వయంగా పలు మిల్లు వద్దకు వెళ్లి చెప్పినప్పటికీ మిల్లర్ల వైఖరిలో ఎలాంటి మార్పు రాలేదని విమర్శలు వస్తున్నాయి. పలుమార్లు మిల్లర్లతో సమావేశం ఏర్పాటు చేసి రైతులను ఇబ్బందులు పెట్టొదని చెప్పిన ఎమ్మెల్యే మాటలను సైతం మిల్లర్లు లెక్క చేయకపోవడం, మిల్లర్లపై వ్యవసాయ, పౌరసరఫరాల, మార్కెటింగ్ పోలీస్, రెవిన్యూ సంబంధిత అధికారుల పర్యవేక్షణ కొరవడం వారు సైతం మిల్లర్లతో మిలాఖత్ అయ్యారనే విమర్శలుసైతం వినవస్తున్నాయి. ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి అరుగాలం శ్రమించి అడుగంటిన భూగర్భ జలాలను ఒడిసిపట్టి, వేసిన పంటలు సగం ఎండిపోయినప్పటికీ వచ్చిన అరకొర దిగుబడితో పండించిన పంటను మార్కెట్లో అమ్ముకుందామంటే క్షేత్రస్థాయలో మిల్లర్లు పెడుతున్న ఇబ్బందులు కన్నీటిని తెప్పిస్తున్నాయని పలువురు రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. అంధ్రా ప్రాంతం నుంచి వచ్చే ధాన్యం రవాణాను అరికట్టి వ్యవసాయ అధికారుల గణంకాల ప్రకారం సాగు చేసిన భూమి వివరాల ప్రకారం పండించిన ఇక్కడి ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలని పలువురు కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రత్యేక నిఘా, పర్యవేక్షణతో పాటు ధాన్యం కొనుగోళ్లపై దృష్టిసారించి రైతులకు న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు.





# హుజూర్‌నగర్‌లో విద్యకు పెద్దపీట

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వ ఐటిఐలో పాత కోర్సులతోపాటు అదనంగా 5రకాల కొత్త ట్రేడ్‌లను ఏర్పాటుచేసి ఆదేశాలు వచ్చాయని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మొత్తం 110 సీట్లలో ఫిట్టర్‌లో రెండు యూనిట్లలో 40 మంది విద్యార్థులకు విద్యనభ్యసించే అవకాశం ఉంది. అలాగే ఎలక్ట్రిషియన్ ట్రేడ్‌లో రెండు యూనిట్లలో 40మంది విద్యార్థులకు రెండేళ్ల విద్యకాగా, డ్రాఫ్ట్స్‌మెన్, సివిల్ ట్రేడ్‌లలో రెండు యూనిట్లలో 40మంది, డీజిల్ మెకానిక్‌ట్రేడ్‌లలో రెండు యూనిట్లలో మరో 40 మంది విద్యార్థులకు, వెల్డర్ ట్రేడ్‌లో రెండు యూనిట్లలో 30మంది విద్యార్థులకు ఒక ఏడాది కోర్సును మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులను ఇచ్చినట్లు తెలిపారు. ఈ ఐటిఐలో ప్రభుత్వం సివిల్ పనులు, యంత్రాంగ పరికరాలు, ట్రైనర్లు, మానవ వనరుల ఏర్పాట్ల కోసం అత్యవసర వ్యయం కింద రూ.41.28 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. మొత్తం ప్రాజెక్ట్ వ్యయంతో ఎలక్ట్రిక్ వాహనాల నిర్వహణ, రోబోటిక్స్, ఆటోమిషన్, సిఏడి సిఏఎం, సిఎన్‌సి, మోషినింగ్ అడ్వాన్స్ ప్లంబింగ్, ఆడిటివ్, మ్యాన్యుఫాక్చరింగ్ వంటి 23 స్వల్పకాలిక కోర్సులతోపాటు న్యూఢిల్లీలోని జాతీయ వృత్తి శిక్షణ మండలి ఆమోదించిన ఆరు దీర్ఘకాలిక ట్రేడ్స్‌లో 40 అవసరాలకు అనుగుణంగా నూతన కోర్సులను ప్రవేశపెట్టామన్నారు. ఈ కోర్సులకోసం 17 రెగ్యులర్ ఉద్యోగులను, 5 ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను నియమించేందుకు ప్రభుత్వంఆదేశాలను ఇచ్చినట్లు తెలిపారు. హుజూర్‌నగర్‌లో ఐటిఐ ఏర్పాటు వల్ల విద్యార్ధులు సాంకేతిక విద్య అందుతుండటంతో విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని, విద్యార్థులు ఈ చక్కని అవకాశం సద్వినియోగం చేసుకోవాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఈ సందర్భంగా కోరారు.

# అక్రమంగా మట్టి దందా






మొదటి పేజీ తరువాయి

అయితే దీని వెనుక కొందరు రాజకీయ నేతల హస్తం ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాగా మత్స్యసహకార సంఘం పేరుతో చెరువు పూడికతీత పనులు చేస్తున్నట్లు తమకు అన్ని అనుమతులు ఉన్నట్లు సదరు వ్యక్తులు బుకాయిస్తున్నారు. ట్రక్కుల కొద్ది మట్టి ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. అధికారికంగా ఎటువంటి అనుమతులు లేకపోయినా యధేచ్ఛగా హుజూర్‌నగర్ నడిబొడ్డున అక్రమంగా మట్టిని తరలిస్తూ అమ్ముకుంటున్న వ్యక్తులపై వారి వెనుక ఉన్న రాజకీయ శక్తులపై అధికారులు చర్యలు తీసుకుంటారా లేక వారికి కూడా ఇందులో భాగస్వామ్యం ఉందా అనేది ప్రశ్నార్థకం. గతంలో హుజూర్‌నగర్ ఊర చెరువు మినీ ట్యాంక్‌బండ్ నిర్మాణం జరుగుతున్న సమయంలో కూడా పెద్ద ఎత్తున లక్షల రూపాయల మట్టిని అమ్ముకున్న సంఘటనలు ఉన్నాయి. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించడం పట్ల సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి.

## ఎంసిసిని పకడ్బందీగా అమలుపర్చాలి

-సీజర్ చేసిన ప్రతి దానికి రసీదు అందించాలి

-జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావు

ప్రభాతవార్త సూర్యాపేట:

లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని అన్ని చెక్ పోస్టలలో నిఘా పెంచాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ తెలిపారు. ఎఫ్ఎస్టి, అలాగే ఎస్ఎస్టీ టీములు నిఘా ఉధృతం చేయాలన్నారు. వివిధ తనిఖీలలో స్వాధీనం చేసుకున్న నగదు, బంగారం, వెండి ఇతర సామాగ్రిని కలెక్టరేట్లోని స్ట్రాంగ్ రూమ్లో భద్ర పరిచి స్వాధీనం చేసుకున్న వాటికి తప్పకుండా రసీదు అందజేయాలని కలెక్టర్ తెలిపారు. స్వాధీనం చేసుకున్న నగదు రూ.15.65లక్షలు, 690 లీటర్ల మద్యంతో పాటు 27 మందిపై కేసులు నమోదు చేశామని తెలిపారు. అలాగే 229 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకోవడం జరిగిందని, వాటి విలువ రూ.15.48 లక్షలు ఉంటుందని, అలాగే రెడీ మెడ్ దుస్తులు విలువ రూ.21.45 లక్షలు ఉంటుందని కలెక్టర్ తెలిపారు. పట్టుబడిన నగదు, బంగారం అలాగే ఇతర వస్తువులు సంబంధిత బాధితులు ఆధారాలు అందజేస్తే పరిశీలన తదుపరి అందజేస్తామని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ను జిల్లాలో పకడ్బందీగా అమలు చేయనున్నట్లు కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

హాలియా, ప్రభాతవార్త, మార్చి 21:



చిన్నారులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ ప్రాజెక్టు ఏసీడీపీవో సువర్ణ అన్నారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు అనుముల ఆధ్వర్యంలో గురువారం మండలంలోని చల్మారెడ్డిగూడెం ఉన్నత పాఠశాల అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ పక్వాడ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. చిరుధాన్యాలు, ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయన్నారు. చిరుధాన్యాలు, మిల్లెట్స్ పోషకాహారం, ఆరోగ్యంపై చిన్నారులకు, గర్భిణీలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ సరిత, అంగన్వాడీ టీచర్లు శ్రీదేవి, నాగమల్లిక, విజయ, శ్రీదేవి, పాఠశాల ఉపాధ్యాయులు అమృతయ్య, గౌతమ్, పల్రెడ్డి నిర్మల, రామకృష్ణ, సరిత, శ్యామలాదేవి, బాలింతలు, గర్భిణీలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జీతాల కోసం నిరవధిక సమ్మె తప్పదు- పల్లా

నల్లగొండ అర్బన్, మార్చి 21, ప్రభాతవార్త:-

రాష్ట్రంలోని ఎన్ఎచ్ఎమ్ స్కీంలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్/కాంట్రాక్టు సిబ్బందికి పెండింగులో ఉన్న వేతనాలు 7 నెలల పీఆర్సీ ఏరియర్స్ వెంటనే చెల్లించాలని లేనిపక్షంలో నిరవధిక సమ్మెలోకి వెళ్తామని ఎఐటీయూసి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి అన్నారు. గురువారం రోజున ఎఐటియూసి ఆధ్వర్యంలో డిఎమ్ఎచ్వో కార్యాలయంలోని సూపరిండెంట్ మంజులత గారికి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు నెలల వేతనాలను పీఆర్సీ ఏరియర్స్ ఏడు నెలల డబ్బులు చెల్లించాలని అనేక రోజుల నుంచి అధికారుల దృష్టికి తీసుకెళ్ళిన రేపు మాపు అంటూ కాలయాపన చేస్తున్నారని అన్నారు. ఈ నెల 22వ తేదీలోపు వేతనాలు ఏరియర్స్ బకాయిలు చెల్లించకుంటే నిరవధిక సమ్మెలోకి వెళ్తామని అన్నారు. ఇప్పటికైన కేంద్ర ప్రభుత్వం 1000 కోట్ల నిధులను వెంటనే ఇవ్వాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడంతోనే కార్మికులకు వేతనాలు అందించడం లేదని అన్నారు. ఎన్ఎచ్ఎం స్కీంలో దాదాపు ఆల్ క్యాడర్స్ 2వ ఎఎన్ఎంలు, ఆర్బీఎస్కె డాక్టర్లు, ఎం.ఎల్.హెచ్.పిలు, అర్బన్ హెల్త్ సెంటర్ సి.ఓ. అకౌంటెంట్, ఎంఎస్ఏ, వాచ్మెన్ మరియు స్వీపర్, ఫార్మసిస్టులు ల్యాబ్ టెక్నిషియన్, స్టాఫ్ నర్సు, సపోర్టింగ్ స్టాఫ్, డిఇఒ, కాంటిజెంట్ వర్కర్స్ లాంటి దాదాపు 78 క్యాడర్లలో సుమారు 17,514 మంది ఉద్యోగులు కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ విధానంలో గత అనేక సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారని, ఈ ఉద్యోగులు నిత్యం క్రింది స్థాయి ప్రజానీకానికి అందుబాటులో ఉంటూ అనేక ప్రాంతాల నుండి విధులకు హాజరవుతుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో 2వ ఎఎన్ఎమ్ యూనియన్ జిల్లా నాయకులు రాయల గీతా రాణి, చిత్రం సరిత, లెనిన్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు విద్యుత్కు అంతరాయం

హాలియా, ప్రభాతవార్త, మార్చి 21:

హాలియా సబ్స్టేషన్ పరిధిలో శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్కు అంతరాయం ఏర్పడనున్నట్లు హాలియా ఏఈ బాలు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కరెంటు లైన్లకి తగులుతున్న చెట్ల కొమ్మలను తొలగించుటకు 132 కెవి ఈహెచ్టీ సబ్స్టేషన్ హాలియా నుండి వచ్చే 33 కెవి యాచారం ఫీడర్ విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. దీంతో సబ్స్టేషన్ పరిధిలోని యాచారం, అన్నారం, మారేపల్లి, వెంకటాద్రిపాలెం, కొసలమర్రి, పెద్దవూరమండలం పరిధిలోని కొత్తలూరు, వెల్మగూడెం సబ్స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడనున్నట్లు విద్యుత్ గృహ, వాణిజ్య, వినియోగదారులు, రైతులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

## శ్రీ సీతారామ చంద్రస్వామివారి రథోత్సవాన్ని విజయవంతం చేయాలి

నల్లగొండ అర్బన్, మార్చి 21, ప్రభాతవార్త:-



నల్లగొండ మండలంలోని రాములబండ గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 14 నుండి 24వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ దోమలపల్లి విజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 22వ తేదీ ఉదయం 6 గంటలకు రథోత్సవం వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ రథోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర రోడ్లు భవనాలు సినీ ఫోటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హాజరై దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని తెలిపారు. దేవస్థానానికి పూర్వ వైభవం తేవడానికి దృఢ సంకల్పంతో నూతన రథమును చేయించినట్లు తెలిపారు. 22వ తేదీన నిర్వహించనున్న రథోత్సవ కార్యక్రమంలో రథము లాగుటకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. 23వ తేదీన వసంతోత్సవం, చక్రవరి, నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాలకు విచ్చేయు భక్తుల కోసం నల్లగొండ నుండి రాములబండ వరకు ప్రైవేటు పాఠశాలలు ఉచిత బస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా దేవస్థాన కమిటీ సకల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తల దోమలపల్లి శశిధర్రావు, దోమలపల్లి ప్రభాకర్రావు, హరికృష్ణ, సందీప్, గ్రామ మాజీ సర్పంచ్ రూపని పెద్దలు జయమ్మ, శంకర్ గౌడ్, ఆవుల సతీష్ యాదవ్ మండలి సభ్యులు పాల్గొన్నారు.

## బీఎస్పీకి రాజీనామా

హాలియా, ప్రభాతవార్త, మార్చి 21:



బహుజన సమాజ్ పార్టీ సాగర్ నియోజవర్గ, మండల ముఖ్య నాయకులు పోలేపల్లి రాజేష్ ఆధ్వర్యంలో బీఎస్పీ పార్టీకి గురువారం రాజీనామా చేశారు. ఈసందర్భంగా హాలియాలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్కుమార్ ఆదేశానుసారం తెలంగాణ భవన్లో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్ సమక్షంలో 23వ తేదీన బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. రాజీనామా చేసిన వారిలో నియోజకవర్గ ఇన్చార్జ్ పోలేపల్లి రాజేష్, అధ్యక్షులు ముదిగొండ వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి కుక్కముడి ముత్యాలు, పెద్దవూర మండల నాయకులు అదిమళ్ల సత్యనారాయణ, రేపాకల నర్సింహా, రమేష్ రాథోడ్, తుడుడం రవీందర్, తరి రవికుమార్, తుడుడం మహేందర్, కొమ్ము రమేష్, సేవనాయక్, దాస్, అశోక్, రాము, శ్రీను, మహిళాకన్వీనర్ జ్యోతి, నరేందర్, బీఎస్పీ అభిమానులు తదితరులు ఉన్నారు.

## అక్రమ మద్యం పట్టివేత

నార్కట్పల్లి, మార్చి 21 ప్రభాతవార్త

పార్లమెంటు జనరల్ ఎలక్షన్ కోడ్ అమలులో భాగంగా మండలంలోని వివిధ గ్రామాలలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్టుషాపులపై నార్కట్పల్లి పోలీసు సిబ్బంది స్థానిక ఎస్సై అంతిరెడ్డి నేతృత్వంలో నిక్కమైన సమాచారం మేరకు దాడులు నిర్వహించి ఆయా షాపులనుండి దాదాపు 32 లీటర్ల మద్యంను స్వాధీనం చేసుకున్నారు.దీని దాదాపు రూ.22,000/- ఉంటుందని ఆయన తెలిపారు.మండలంలో ఎక్కడ కూడా బెల్టు షాపులను నిర్వహించినట్లు సమాచారం అందితే కఠినమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.



## చతుర్ముఖ సాయిబాబా విగ్రహ ప్రతిష్ట శంకుస్థాపన

నార్కట్పల్లి, మార్చి 21 ప్రభాతవార్త



నార్కట్పల్లి శివారులోని వట్టిమర్తి గ్రామ సమీపంలో ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో గురువారం చతుర్ముఖ సాయి బాబా విగ్రహ ప్రతిష్ట శంకుస్థాపన కార్యక్రమంలో నార్కట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆయన వెంట పల్లె నరేందర్ రెడ్డి, వెల్లెంల గోపాల్ రెడ్డి, బొడిగె స్వామి, జక్కలి పరమేష్, బింగ ఇశ్రీను, నకిరేకంటి సతీష్, చాడ రాజిరెడ్డి, చిరుమర్తి నరసింహ, సోమనబోయిన లక్ష్మణ్, మధు, విశ్వనాథుల గణేష్, బింగి సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నార్కట్పల్లి, మార్చి 21 ప్రభాతవార్త



జాతీయ రహదారిపై గురువారం ఘోరమైన రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జాతీయరహదారి 65 పై నార్కట్పల్లి శివారులోని నల్లగొండ ఫ్లైఓవర్ బ్రిడ్జి అవుట్ స్కర్ట్స్ వద్ద సుమారు 55 నుండి 60 సంవత్సరాల వయస్సు గల బిచ్చగాడివలె కనిపించు పాదచారిని హైద్రాబాదు నుండి సూర్యాపేట వైపు వెళుతున్న టిఎస్07యుకె4456 అనే నంబరు గల లారీ డ్రైవర్ అతివేగం అజాగ్రత్తగా నడిపి ఢీ కొట్టగా ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందినాడు.పోలీసు సిబ్బంది మృతదేహాన్ని మార్చురీకి తరలించి ట్రాఫిక్ క్లియర్ చేశారు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై అంతిరెడ్డి తెలిపారు.

కోదాడ వార్త



# కమ్మ సామాజిక వర్గానికి రెండు పార్లమెంటు స్థానాలు కేటాయించాలి

-సీఎం రేవంత్ రెడ్డికి వేమూరి సత్యనారాయణ ట్వీట్

మునగాల (ప్రభాతవార్త):

జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో కమ్మ సామాజిక వర్గానికి రెండు పార్లమెంటు స్థానాలు కేటాయించి సముచిత స్థానం కల్పించాలని, మండల పరిధిలోని నరసింహాపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు, కోదాడ నియోజకవర్గ కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం మాజీ ఉపాధ్యక్షుడు డాక్టర్ వేమూరి సత్యనారాయణ సీఎం రేవంత్ రెడ్డికి ట్వీట్ చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి కమ్మ సామాజిక వర్గం తెలంగాణ రాష్ట్ర కమ్మ రాజకీయ ఐక్యవేదిక, కమ్మ సంఘం నాయకులు ఇచ్చిన పిలుపులో భాగంగా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి గెలుపు కోసం అధికారం చేపట్టడానికి పూర్తి స్థాయిలో మద్దతు ఇచ్చిన నేపథ్యంలో రేపు జరగబోయే పార్లమెంటు ఎన్నికలలో కమ్మ సామాజిక వర్గానికి రెండు పార్లమెంటు స్థానాలు ఖమ్మం, మల్కాజ్‌గిరి స్థానాలు కేటాయించి, పార్లమెంటులో ప్రాధాన్యత కల్పించాలని, అదేవిధంగా రాజకీయంగా ఎంతో చైతన్యవంతమైన కమ్మ సామాజిక వర్గం తెలంగాణలో దాదాపుగా 40 అసెంబ్లీ స్థానాలలో గెలుపోటములకు దోహదపడుతుందని, వ్యాపార వ్యవసాయ వాణిజ్య రంగాలతో పాటు రాజకీయంగా ఎంతో అభివృద్ధి చెందిన సామాజిక వర్గానికి ఈ అవకాశం ఇస్తే పార్టీకి ప్రజలకు ఎంతో మేలు జరిగే అవకాశం ఉందని, కావున సీఎం రేవంత్ రెడ్డి అధిష్ఠానాన్ని ఒప్పించి కమ్మ సామాజిక వర్గానికి రెండు పార్లమెంటు స్థానాలు కేటాయించాలని కోరారు.

# శ్రీ సీతారామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

మునగాల (ప్రభాతవార్త):



మునగాల మండల పరిధిలోని కలకోవ గ్రామంలో శ్రీ సీతారామ చంద్రస్వామి, హనుమాన్, జీవధ్వజ శిఖర గణపతి, సుబ్రహ్మణ్యస్వామి, ద్వారపాలక, ప్రతిష్ఠ మహోత్సవ ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామచంద్ర దేవాలయ కమిటీ చైర్మన్ జూకూరి అంజయ్య మాట్లాడుతూ.. ఏప్రిల్ నెలలో 17,18,19,20,21 తేదీలలో నూతన దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం జరుపుటకు వేదమూర్తులైన, బ్రాహ్మణులచే, గ్రామ ప్రజల సమక్షంలో ముహూర్తం నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి కోదాడ శాసనసభ్యులు నల్లమాదా ఉత్తమ్ పద్మావతిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమానికి మండల ప్రజాప్రతినిధులు, పత్రిక విలేకరులు,అధికారులకు సాదర ఆహ్వానం పలుకుతున్నాము. ఈ కార్యక్రమంలో వేదపండితులు శ్రీ వారణాసి ఉదయ్ భాస్కర్ చర్య, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కొంపెల్లి వీరబాబు గౌడ్, గ్రామ ఎంపీటీసీ సభ్యులు గన్న భవాని నరసింహారావు, దొంగరి అప్పారావు, అమరగాని వీరభద్రం, పనస విజయ్, మండవ చిన్న సైదులు, కుడుముల వీరయ్య, బెల్లంకొండ నాగయ్య, మునగలేటి తిరపయ్య, పల్లె శ్రీరాములు, పనస పెద్ద శీను, మండవ వీరబాబు, సిరి వీరభద్రం, దొంగరి మోహన్‌రావు, బెల్లంకొండ మధు తదితరులు పాల్గొన్నారు.

# గడ్డ అన్నమయ్యను సన్మానించిన బీజేపీ శ్రేణులు

అనంతగిరి (ప్రభాతవార్త):

60 సంవత్సరాల పాటు ఏకధాటిగా అనంతగిరి మండలం గ్రామ పిఏసిఎస్, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులుగా ఎన్నిక కాబడిన ప్రజా ప్రతినిధి, రెండు పర్యాయములు గ్రామ సర్పంచ్‌గా ఎన్నుకోబడి, 90 ఏళ్ల పైబడిన జొన్నల గడ్డ అన్నమయ్య ప్రస్తుతం కూడా సొసైటీ ప్రెసిడెంట్‌గా, క్రిబ్కో ఆర్గేడీగా కొనసాగుతున్న అన్నమయ్యని గురువారం వారి స్వగృహంలో కలిసి వారి దంపతులను బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. అంతేకాకుండా ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ సహకార శాఖ మంత్రి, నరేంద్ర మోడీ రైతు అనుకూల విధానాలను వారితో కూలంకషంగా చర్చించడం జరిగింది. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలోన నరేంద్ర మోడీని బీజేపీని ఆశీర్వదించి బలపరచవలసిందిగా వారిని



విన్నవించుకోవడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు, పాలేరు అసెంబ్లీ ఇన్చార్జ్ కనగాల వెంకట్రామయ్య, సీనియర్ బీజేపీ నాయకురాలు నూనె సులోచన, కోదాడ అసెంబ్లీ బీజేపీ కన్వీనర్ కనగాల నారాయణ, బీజేపీ జిల్లా నాయకులు వంగవీటి శ్రీనివాసరావు, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

-జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు దేవరం వెంకటరెడ్డి

**మునగాల ప్రభాతవార్త:** రబీలో తక్షణమే వరి పంటను కొనుగోలు చేయడానికి ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు దేవరం వెంకటరెడ్డి గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇప్పటికే బోర్ల కింద సాగు చేసిన వరి ధాన్యం కట్టింగ్ చేస్తున్నారని పేర్కొననఅనరు. వర్షాభావంతో ఇప్పటికే సగం వరి సెలు ఎండిపోయాయి అన్నారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో చేతికి అందిన పంటను రైతులు మధ్య దళారీలకు తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన పరిస్థితి వస్తుందని పేర్కొన్నారు. తక్షణమే జిల్లా స్థాయి రాజకీయ పార్టీలతో రైతు సంఘాలతో మిల్లర్లతో జాయింట్ సమావేశం ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధర అందే ఏర్పాటు చేయాలని కలెక్టర్‌ని కోరారు. ఈ కార్యక్రమంలో దేవరం శ్రీనివాస్ రెడ్డి, చింతకాయల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# త్రాగునీటిని పరిశీలించిన కలెక్టర్ ఎస్.వెంకట్రావు

మునగాల (ప్రభాతవార్త):



నీటి సమస్యపై సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ ఆకస్మికంగా మునగాల మండలంను సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ముఖ్యంగా మండలంలోని నీటి ఎద్దడి ఎక్కడెక్కడ ఉన్నాయో తక్షణమే గుర్తించి, ఎక్కడైనా బోర్వెల్ ఏమైనా రిపేర్లు ఉంటే వెంటనే రిపేరు చేయించి నీటి ఎద్దడి లేకుండా చూడాలని ఆదేశించారు. ఏఏ గ్రామాలలో బోర్వెల్ రిపేర్ చేయాల్సినవి గాని ఉన్నట్లయితే వాటి వివరాలను పంపాల్సిందిగా ఆదేశించారు. అదేవిధంగా తహసిల్దార్ కార్యాలయంలో నీటి ట్యాంకు, గణపవరం రోడ్ వెంట ఉన్న నీటి ట్యాంకును పరిశీలించారు. వీరి వెంట తహసిల్దార్ వి.ఆంజనేయులు, ఎంపీడీఓ భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

నడిగూడెం, మార్చి21,(ప్రభాతవార్త :

యాసంగి ధాన్యం చేతికి వచ్చినందున గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని మండల బీజేపీ అధ్యక్షుడు దున్న సతీష్ కోరారు. రైతులు ధాన్యాన్ని మధ్య దళారీలకు అమ్మాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు. దీంతో గిట్టుబాటు ధర లభించక నష్టపోతున్నారని అన్నారు. ఈ ఏడాది యాసంగిలో వర్షాభావ పరిస్థితుల కారణంగా ధాన్యం దిగుబడి తగ్గిందని, దీంతో గిట్టుబాటు ధర లభించకపోవడంతో నష్టపోతున్నారని అన్నారు. నేటికి ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడంతో రైతులు మధ్యదళారీలను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొన్నది. వెంటనే గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని రైతుల ఇబ్బందులు తీర్చాలని ఆయన కోరారు.

# రహదారి నిర్మాణం చేపట్టాలి

నడిగూడెం, మార్చి21,(ప్రభాతవార్త :

మండలంలోని నారాయణపురం క్రాస్ రోడ్డు నుంచి గ్రామ వెలుపల వరకు కిలోమీటర్ రోడ్డు అధ్వానంగా తయారైంది. గుట్టలతో నిండి పాదాచారులు సైతం నడిచివెళ్ళలేని పరిస్థితి నెలకొంది. దీంతో రాక పోకలకు ఇబ్బంది కలుగుతుంది. నిత్యం ఈ రహదారి గుండా వందలాది వాహనాలు వివిధ గ్రామాలకు ప్రయాణిస్తాయి. నాలుగైదు సంవత్స రాలుగా రోడ్డు అధ్వానంగా ఉండడంతో ప్రజల ఇబ్బందులు తొలగడం లేదు. అధికారులకు పలు మార్లు విన్నవించినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే నిధులు మంజూరు చేసి బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ముగ్గురు విద్యార్థులు గైర్హాజర్

మునగాల (ప్రభాతవార్త):

ఎస్ఎస్‌సి పరీక్షలకు ముగ్గురు విద్యార్థులు గైర్హాజులైనట్లు ఎంఈఓ సలీం షరీఫ్ అన్నారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ.. రెండు సెంటర్లలో 267 విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా ముగ్గురు విద్యార్థులు హాజరు కాలేదు అన్నారు. 264 మంది విద్యార్థులు హాజరయ్యారని అన్నారు. జిల్లా పరిషత్ హై స్కూల్‌లో చీఫ్ సూపరెంట్‌గా డి.సీతారామరాజు, డిపార్మెంటల్ ఆఫీసర్ నాగరాజు, న్యూప్రజ్ఞ హై స్కూల్‌లో చీఫ్ సూపరెంట్‌గా శౌర్య, డిపార్మెంటల్ ఆఫీసర్ వెంకటాచారి ఎస్ఎస్‌సీ పరీక్షలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు

# అక్రమ రిజిస్ట్రేషన్‌లు రద్దు చేయాలని ఆర్డీవోకి ఫిర్యాదు

మునగాల (ప్రభాతవార్త):

అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని సామాజిక ఉద్యమకారు రాయల కృష్ణ, ఆర్డీవో సూర్యనారాయణకు, డీఎస్పీ శ్రీధర్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. మునగాల మండల కేంద్రంలో అక్రమంగా రిజిస్ట్రేషన్‌లు చేసిన వెంచర్ల పరిశీలించి గ్రామపంచాయతీకి విరుద్ధంగా ఉన్నటువంటి వెంచర్లను అధికారులు పరిశీలించి భూములను అమ్మిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, లే అవుట్, వీధులకు రైతుబంధు వాటిపై చర్యలు తీసుకోవాలని కోరారు. పర్మిషన్ లేని వాటిని గ్రామపంచాయతీ రికార్డులు ఎక్కించిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి, గ్రామపంచాయతీకి పన్ను ఎగవేసిన అమాయక చర్యలను మోసం చేసిన వారిపై క్రిమినల్ కేసులను నమోదు చేయాలని కోరారు. మధ్యవర్తులు తప్పులు చేసి పాత అధికారులు ఉంటే తమ పీకల మీదికి వస్తుందని బదిలీ చేయించడం సరికాదు అన్నారు. వీటన్నిటిపై స్పెషల్ ఆఫీసర్, లికిత పూర్వకంగా ఇవ్వడం జరిగింది. మండల రెవెన్యూ వ్యవస్థ, పోలీస్ వ్యవస్థ, మండల పరిషత్ వ్యవస్థ, విధులను పరిశీలించవలసిందిగా కోదాడ ఆర్డీఓ, డీఎస్పీని సామాజిక ఉద్యమకారుడు రాయల కృష్ణ కోరినట్లుగా తెలిపారు.

## కొండమల్లేపల్లిలో ఎస్ఆర్ ఫుడ్ కోర్ట్‌ను ప్రారంభించిన ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి

కొండమల్లేపల్లి, మార్చి 21 ప్రభాతవార్త:



వినియోగదారులకు నాణ్యమైన సేవలను అందించాలని కొండమల్లేపల్లి మండల ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి అన్నారు. గురువారం కొండ మల్లేపల్లి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ఆర్ ఫుడ్ కోర్టును ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర ్భం గా వారు మాట్లాడుతూ యువత స్వయం శక్తితో ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉట్కూరి వేమన్‌రెడ్డి, జడ్పీటీసీ సలహాదారు పసునూరి యుగేందర్‌రెడ్డి, చందా ధనుంజయ, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కైసర్‌ఖాన్, యువజన కాంగ్రెస్ మండలాధ్యక్షులు మంగ్యానాయక్, మాజీ ఎంపీటీసీ మాడ్గుల యాదగిరి, ఇస్లావత్ శంకర్, మాజీ ఉపసర్పంచ్ చండూరు వెంకటేశ్వర్లు, చింతకుంట్ల మాజీ ఉపసర్పంచ్ యేకుల సురేష్, ఏరుకొండ రాము, మాజీ వార్డు సభ్యులు సాయి. జితేందర్ యాదవ్, నవకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ముత్తయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

-ఆర్థిక సాయం అందజేత



**తుంగతుర్తి, మార్చి 21 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలోనే మంగళపెల్లి ముత్తయ్య గుండెపోటుతో మరణించగా గురువారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ వారి చిత్రపటానికి పూలమాల వేసి, కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆర్టీసీ అధికారులతో మాట్లాడి కుటుంబానికి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పలు కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, జిల్లా నాయకులు ఓరుగంటి సత్యనారాయణ, పెండెం రామూ ర్తి, అజయ్‌కుమార్, గ్రామశాఖ అధ్యక్షులు రాంబాబుయాదవ్, శ్రీశైలం యాదవ్, డిప్ల నాయక్, ఆకారపు ముత్తిలింగం, మల్లేపాక సాయిబాబా, కత్తుల నరేష్, రంజిత్, పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకి బదిలీ తప్పదు

నాగారం, మార్చి 21, ప్రభాతవార్త:-



ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ తప్పదు అని నాగారం మండలం ఎస్ఐ పి.వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం నాగారం మండలం పోలీస్ స్టేషన్లో రైటర్‌గా ఐదు సంవత్సరాల ఎనిమిది నెలల కాలం పని చేసిన శ్రీ దామల రమేష్ బదిలీపై తిరుమలగిరికి వెళ్తున్న సందర్భంగా ఆయనను ఎస్సై, పోలీస్ సిబ్బందితో కలిసి పూలమాల వేసి శాలువాతో సన్మానించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ సుదీర్ఘ కాలం పాటు విధులు నిర్వహిస్తూ ప్రజల నుంచి ప్రశంసలు అందుకున్నారని అని అన్నారు. నిరంతరం ప్రజల నుంచి ప్రశంసలు అందుకున్నారని అని అన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవలు చేసిన వారికి సమాజంలో గుర్తింపు లభిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో జమీందారు వల్కి వెంకన్న, లింగయ్య, సతీష్, నారాయణ రెడ్డి, రమణ సిబ్బంది ఉన్నారు.

# శ్రీ పార్వతిరామలింగేశ్వర స్వామి జాతరను విజయవంతం చేయాలి

వేములపల్లి ప్రభాతవార్త:



కాకతీయుల కాలం నుంచి తెలంగాణలో పేరుగాంచిన వేములపల్లి మండలం అమనగల్లు గ్రామంలోని శ్రీ పార్వతిరామలింగేశ్వర స్వామి కళ్యాణం సందర్భంగా అంగరంగ వైభవంగా నిర్వహించనున్న జాతరను కులమతాలకు అతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు అశోక కుమారి అన్నారు. బుధవారం స్థానికంగా మాట్లాడుతూ.. భక్తులు కోరిన కోరికలు తీర్చి కొంగుబంగారు చేసే మహిమగల దేవుడిగా శ్రీ పార్వతిరామలింగేశ్వరస్వామి దేవాలయం చరిత్రలో నిలిచి పోయిందని అభిప్రాయపడ్డారు. దాతల సహకారం శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి ఆశీస్సులతో దేవాలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆమనగల్లు గ్రామంలో కొలువైన శ్రీ పార్వతి రామలింగేశ్వరస్వామి కళ్యాణం సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి క్రికెట్, కబడ్డీ, కోలాటం, ఎడ్లపందాలు తదితర గ్రామీణ క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని, క్రీడాలకు అనుహ్యాస్పందన వచ్చిందని, క్రీడాపోటీలు స్నేహపూర్వక వాతావరణంలో హోర హోరిగా జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ జిల్లాల నుంచి వేలాదిగా తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు దేవాలయ పాలకవర్గం శక్తివంచన లేకుండా కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ఆమనగల్లు శ్రీ పార్వతిరామలింగేశ్వర స్వామి జాతర పనులకు సహకరిస్తున్న గ్రామ ప్రజలకు దేవాలయ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు అశోక కుమారి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఈనెల 28న నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం

మఠంపల్లి మార్చి 21 ప్రభాతవార్త

నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ ఎని ్నకల సన్నాహక సమావేశం మారి ్చ 28న మండలంలోని మట్టపల్లి గ్రామంలో ఏర్పాటు చేయడం జరిగిందని ఇట్టి సమావేశంలో రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి, నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ ఇంఛార్జ్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగిస్తారని, ప్రస్తుత మరియు మాజీ మంత్రులు, జిల్ల పరిషత్ చైర్ పర్స న్లు, పార్లమెంట్ సభ్యులు, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు,గత ఎన్నికలలో పోటీ చేసిన శాసనసభ అభ్యర్థులు, డిసిసిబి చైర్మన్లు, డిసిఎంఎస్ చైర్మన్లు పాల్గొంటారని గురువారం హుజూర్‌నగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గంలోని 7శాసనసభ నియోజకవర్గాలలోని ప్రస్తుతం, మాజీ వివిధ కార్పోరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, ఏఐసిసి మెంబర్లు,పిసిసి మెంబర్లు, డిసిసి అధ్యక్షులు, కార్యనిర్వాహక అధ్యక్షులు, మెంబర్లు, జిల్లా, బ్లాక్, మండల, టౌన్ అధ్యక్షులు మరియు కాంగ్రెస్ పార్టీ అన్ని అనుబంధ సంస్థల అధ్యక్ష, కార్యదర్శులు, మహిళ, యువజన, విద్యార్థి, మైనార్టీ విభాగాలు, బిసి, ఎస్సీ, ఎస్టీ, కార్మిక, సేవాదళ్, కిసాన్‌సెల్ విభాగాల సభ్యులు, జడ్‌పిటిసిలు, ఎంపిపిలు, పిఏసిఎస్ చైర్మన్లు, మున్సి పల్ చైర్మన్లు, కౌన్సి లర్లు, ఎంపిటిసిలు, పిఏసిఎస్ డైరెక్టర్లు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. మార్చి 28 మధ్యాహ్నాం 2గం.ల నుండి సాయంత్రం 5గం.ల వరకు టిటిడి కళ్యాణ మండపంలో ఈ సన్నాహక సమావేశం నిర్వహించడం జరుగుతుందని కాంగ్రెస్ అభిమానులు పాల్గొనాలని వారన్నారు.

## నవ సమాజ స్థాపనే పీపుల్స్ ప్రొటెక్షన్ పార్టీ లక్ష్యం

-పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, భువనగిరి పార్లమెంటు అభ్యర్థి సదానందరెడ్డి

**తుంగతుర్తి, మార్చి 21 ప్రభాతవార్త:** నవసమాజ స్థాపనే పీపుల్స్ ప్రొటెక్షన్ పార్టీ లక్ష్యమని ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు వి.సదానందరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ రానున్న పార్లమెంటు ఎన్నికల్లో భువనగిరి నుంచి ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉంటానని, తనను గెలిపిస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఉచిత వైద్యం, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. రాజకీయ పార్టీలు అంటే స్కాములు, అవినీతి, లంచాలు, దోపిడీలు చేస్తున్నాయన్నారు. అవినీతి, అక్రమాలు స్కాములనే పనిగా పెట్టుకున్న ప్రస్తుత రాజకీయ పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.



బీఆర్ఎస్ పార్టీ అయినా, కాంగ్రెస్ పార్టీ అయినా, బీజేపీ పార్టీ అయినా, మరే ఇతర రాజకీయ పార్టీలైన అధికారంలో ఉంటే, ఆ పార్టీలు ప్రజల శ్రమను, సంపదను, జ్ఞానాన్ని కొల్లగొట్టేందుకు, దోపిడి చేసేందుకు, స్కాములు చేసేందుకు అధికారం దొరికినట్లుగా భావించడమనేది నిజంగా సిగ్గుపడాల్సి న విషయమన్నారు. భువనగిరి పార్లమెంటు బరిలో నిలబడుతున్న తనను ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.

## ఉపాధిహామీ సామాజిక తనిఖీలో రూ.4,45,517 రికవరీ


తుంగతుర్తి, మార్చి 21 ప్రభాతవార్త:



తుంగతుర్తి మండలంలో 13వ జాతీయ ఉపాధిహామీ సామాజిక తనిఖీల్లో భాగంగా పూర్తి స్థాయిలో రికార్డులు, సంతకాలు చేయని పనులకు కూడా డబ్బులు కట్టించినట్లు జరిగినట్లు అట్టి వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని డీఆర్‌డిఏపీడీ మదుసూదన్ రాజ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సామాజిక తనిఖీ నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల్లో రికవరీ చేసి, ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు, పీల్డ్‌అసిస్టెంట్, టెకి ్నకల్ అసిస్టెంట్‌లపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి శైలజ, ఎంపీడీవోలు శేషుశర్మ, భీమ్‌సింగ్ నాయక్, ఏపీవో వెంకన్న, ఆనంద్, టెక్నికల్ సిబ ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవం కానున్న నందికొండ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్

**నాగార్జునసాగర్, మార్చి 21, ప్రభాతవార్త:** నందికొండ మున్సి పాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులకు అధిష్టానం నుండి గ్రీన్ సిగ్నల్ లభించినట్లు సమా చారం. నంది కొండ మున్సి పాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ పదవికి శుక్రవారం జరిగే ఎన్నికను ఏకగ్రీవం కానున్నాయి.




నూతన చైరపర్స న్‌గా 8వ వార్డు కౌన్సి లర్ అన్నపూర్ణ, వైస్ చైర్మన్‌గా ఆదాసు నాగరాణి ఎన్నుకోనున్నట్లు కాంగ్రెస్ అధిష్టానం నుంచి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. ఆది నుండి కాంగ్రెస్ పార్టీకి కష్టకాలంలోను అండగా ఉంటూ పార్టీ కోసం అహర్నిశలు పని చేసిన మోహన్‌రావు కుమార్తై అన్నపూర్ణకు చైర్‌పర్స న్ పదవి కట్టపెట్టినట్లు సమాచారం. అన్నపూర్ణ తండ్రి 10వ వార్డు కౌన్సి లర్ తిరుమలకొండ మోహన్‌రావుకు నందికొండలో మంచి పట్టుంది. ఆపదలో ఉన్న శత్రువైనా సహాయం చేసే వ్యక్తిగా మంచి పేరుంది. నందికొండ పరిధిలోని ప్రజలకు ఆయన సుపరిచితుడు ఆపదలో ఉన్న వారికి కాదనకుండా తమకు తోచిన సాయం చేయడంలో తండ్రి మోహన్ రావుతో పాటు అన్నపూర్ణ ముందుంటారని స్థానిక ప్రజల నుంచి వస్తున్న స్పందన.

# బిజెపి మండల అధ్యక్షునిగా ముదిగొండ ఆంజనేయులు



చండూరు రూరల్,21మార్చి,ప్రభాతవార్త: భారతీయ జనతాపార్టీ చండూరు మండల అధ్యక్షునిగా చామలపల్లి గ్రామానికి చెందిన ముదిగొండ ఆంజనేయులు నియమితులయ్యారు. గురువారం నల్లగొండలో బిజెపి జిల్లా అధ్యక్షులు డా.నాగం వర్షిత్‌రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ చండూరు మండలంలో పార్టీ అభివృద్ధికోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. నిరంతరం పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ మోడి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళతానని, రాబోయే ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డికి, ఎంపి అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌కు, జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డికి, ఉపాధ్యక్షులు కోమటి వీరేశంకు, మాజి మండల అధ్యక్షులు కాసాల జనార్ధన్‌రెడ్డికి, పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గోలి మధుసూదన్‌రెడ్డి, యాస అమరేందర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సోమ నరసింహ, జిల్లా కార్యదర్శి దర్శనం వేణు, నాయకులు బోడ ఆంజనేయులు, తడకమల్ల శ్రీధర్, నరాల ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కల్లు గీత కార్పోరేషన్ చైర్మన్‌ను ప్రకటించకపోవడం శోచనీయం



మర్రిగూడ,21మార్చి,ప్రభాతవార్త: రాష్ట్రంలో అనేక కార్పోరేషన్‌ల చైర్మన్‌లను ప్రకటించి కల్లు గీత కార్పోరేషన్ చైర్మన్‌ను ప్రకటించకపోవడం శోచనీయం అని టిఆర్‌ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్ అన్నారు. రాష్ట్రంలో 45 లక్షల జనాభా ఉన్న గౌడ కులస్తుల్లో వృత్తిదారులు పెద్ద సంఖ్యలో ఉన్నారని అన్నారు. వృత్తిపైనే ఆధారపడి జీవించే వారు అనేకమంది దురదృష్టవశాత్తు తాటి చెట్టుపైనుండి పడి క్షతగాత్రులు కావడం, చనిపోవడం జరుగుతుందని అన్నారు. ఈ మద్యకాలంలో ఒకే రోజు ముగ్గురు గీత కార్మికులు తాటి చెట్టుపైనుండి మరణించారని, వారికి తాత్కాలిక ఆర్థిక సహాయం అందలేకపోయిందని ఆవేధన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం కల్లు గీత వృత్తిదారులు తాటిచెటు పైనుండి ప్రమాదవశాత్తు మరణించిన వారికి తాత్కాలిక ఆర్థిక సాయం రూ.15 వేల నుండి 25 వేలకు వరకు దశదిన కర్మలోపు అందజేసే వారన్నారు. అదే విదంగా 5లక్షల ఎక్స్‌గ్రేషియా ఇచేదని, నేటి ప్రభుత్వం గత ప్రభుత్వాన్ని దృష్టిలో పెట్టుకుని వెంటనే కల్లు గీత కార్పోరేషన్ చైర్మన్‌ను నియమించాలని బిఆర్‌ఎస్ జిల్లా నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.

## చిరుధాన్యాలతోనే సంపూర్ణ ఆరోగ్యం

..ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్ఞానేశ్వరి

**చింతపల్లి,21మార్చి,ప్రభాతవార్త:** చిరు ధాన్యాలతో గర్భిణీలు, బాలింతలకు మెరుగైన ఆరోగ్యం చేకూరుతుందని .ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్ఞానేశ్వరి అన్నారు. చింతపల్లి మండల పరిధిలోని మదనాపురం, కుర్మపల్లి గ్రామాల లోని అంగన్వాడీ సెంటర్‌లలో పోషణ్ పక్వాగ కార్యక్రమం ఆమె ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిరు ధాన్యాలతోనే గర్భిణీలు, బాలింతలకు మెరుగైన ఆరోగ్యం చేకూరుతుందని, తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు ఉన్న ఆహార పదార్థాల గురించి వివరించారు. కిషోరబాలికలు రక్తహీనతకు గురి కాకుండా ఐరన్ మాత్రలు తీసుకోవాలని, 5 సంవత్సరాలలోపు పిల్లలను అంగన్వాడీ సెంటర్‌లకు పంపాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి కృషి చేయా లన్నారు.



ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు మమత, సుగుణమ్మ, విమలమ్మ, ఆయాలు మంజుల, ధనమ్మ, ఈదమ్మ, ఆశవర్కర్ పారిజాత, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## బిజెపిలోకి వలసలు



**మర్రిగూడ,21మార్చి,ప్రభాతవార్త:** మర్రిగూడ మండలంలో బిఆర్‌ఎస్‌పార్టీకి చెందిన పలువురు బిజెపిలో చేరారు. మర్రిగూడ మండల గౌడసంఘం అధ్యక్షులు, బిఆర్‌ఎస్ జిల్లా నాయకులు పందుల రాములుగౌడ్, వట్టిపల్లి బిఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు కొంపల్లి నాగరాజు గౌడ్‌లు గురువారం బిజెపిలో చేశారు. భువనగిరి మాజి ఎంపి, బిజెపి రాష్ట్ర నాయకులు బూర నర్సయ్యగౌడ్ ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లోని ఆయన నివాసంలో పార్టీలో చేరినవారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి యాస అమరేందర్‌రెడ్డి, బిజెపి మర్రిగూడ మండల అధ్యక్షులు పాట్లావత్ రాజేందర్‌నాయక్, సిఎం ఐతగోని యాదయ్యగౌడ్, గ్యార గోపాల్, రాజుగౌడ్, శ్రీనివాస్‌రావు, వెంకటేష్, శోభన్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:** హన్మకొండ నయీమ్‌నగర్‌లోని తేజస్వి హైస్కూల్, హసన్‌పర్తి మండలం భీమారంలోని ప్రభుత్వ పాఠశాలలో కొనసాగుతున్న పదో తరగతి వార్షిక పరీక్షా కేంద్రాలను కలెక్టర్ సిక్తాపట్నాయక్ తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రాలలో ఏర్పాట్లను విద్యార్థుల హాజరు శాతాన్ని కలెక్టర్ ఆయా పరీక్షా కేంద్రాల అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## తీదేడు అంగన్వాడీ కేంద్రాలలో పోషణ్ పక్షం

చింతపల్లి,21మార్చి,ప్రభాతవార్త: చింతపల్లి మంగలంలోని తీదేడు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలలో పోషణ్ పక్షం కార్యక్రమంలో భాగంగా చిరు ధాన్యాల ప్రాముఖ్యత, కిశోర బాలికలు, గర్భిణీ స్త్రీలు రక్తహీనత బారిన పడకుండా తీసుకోవాల్సిన ఆహారం, తగు జాగ్రత్తలపై గురువారం ఐసిడిఎస్ సూపర్వైజర్ అంజమ్మ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కిశోర బాలికలు రక్తహీనతబారిన పడకుండా వారానికి ఒక సారి ఐరన్ మాత్రలు వేసుకోవాలని, గర్భిణీలు రక్తహీనత తగ్గడానికి భోజనంలో సమతుల ఆహారం పప్పు ధాన్యాలు, ఆకు కూరలు, కూరగాయలు, చిరుధాన్యాలు, పండ్లు, పాలు, మాంసం, గుడ్లు మొదలైనవి తీసుకోవాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తీదేడు క్లస్టర్ అంగన్వాడీ టీచర్లు రమణ, వెంకటమ్మ, స్వప్న, లక్ష్మి, కవిత, ఆయాలు, ఆశ వర్కర్లు అంజమ్మ, భాగ్యమ్మ, బాలింతలు, పిల్లలు, తల్లులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రవీందర్‌కు ఘన సన్మానం



**నాంపల్లి,21మార్చి,ప్రభాతవార్త:** నాంపల్లి మండల కాంగ్రెస్‌పార్టీ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన కత్తి రవీందర్‌రెడ్డిని పలువురు నాంపల్లి మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాందాపురం మాజి సర్పంచ్ మల్గి చంద్రారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు వల్లపు శివ, కాంగ్రెస్ నాయకులు తెల్గమల్ల ప్రవీణ్, మరేపకుల ఆంజనేయులు, రసిక శ్రీరాములు, కళ్యాణ్, గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




## పోషణ్ పక్వాడ అవగాహన కార్యక్రమం

చండూరు రూరల్,21మార్చి,ప్రభాతవార్త:



చండూరు మండల పరిధిలోని పడమటితాళ్ల, కోటయ్యగూడెం గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రంలో గురువారం నిర్వహించిన పోషణ్ పక్వాడ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ సుజాత హాజరై మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, బాలికలు, చిన్నపిల్లలు పోషక విలువలు ఉన్న చిరుధాన్యాలు అకు కూరలు, పండ్లు, గుడ్లు ఆహారంలో తీసుకోవాలని సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వేసవికాలం కాలం కనుక నీరు ఎక్కువగా తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు వి.సునీత, ఎన్ మౌనిక, అంగన్వాడీ పిల్లలు, తల్లులు, పాల్గొన్నారు.

## ఘనంగా బంగారు మైసమ్మ ఆరవ వార్షికోత్సవం

చండూరు రూరల్,21మార్చి,ప్రభాతవార్త:



చండూరు మండలం దోనిపాముల గ్రామంలో బంగారు మైసమ్మ ఆరవ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు, ఆడపడుచులు బోనాలతో అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు. ఈ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా చండూరు మున్సిపాలిటీ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న విచ్చేసి బంగారు మైసమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాసరి నారాయణ, దోటి భిక్షం, సోము కృష్ణ, దాసరి సైదులు, బొమ్మకంటి సైదులు, బొమ్మరగోని స్వామి, పడసనబోయిన శీను, గ్రామస్తులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## పోషక విలువలు గల ఆహారం తీసుకోవాలి

మర్రిగూడ,21మార్చి,ప్రభాతవార్త: మర్రిగూడ మండల కేంద్రంలో గురువారం అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలు, బాలింతలు రోజు తీసుకునే ఆహారంలో పోషక విలువలగల పదార్థాలు తీసుకోవాలని, పోషకాహార లోపం కారణంగా రక్తహీనతకు గురికావడం జరుగు తుందని, దీంతో పుట్టే బిడ్డకు, తల్లికి అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. ప్రతి రోజు ఆహారంలో చిరు ధాన్యాలు, ఆకు కూరలు, పండ్లు ,గుడ్లు తీసుకోవాలని సూచించారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ యశోధ, అంగన్వాడీ టీచర్లు రమాదేవి, విమలదేవి, తల్లులు పాల్గొన్నారు.



# కీర్తి పురస్కారం అందుకున్న గ్రంథాలయ కర్త శ్రీనివాస్

చిట్యాల రూరల్, మార్చి 21, ప్రభాతవార్త:
చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన గ్రంథాలయ కర్త, విపంచి ఫౌండేషన్ చైర్మన్ అనుముల శ్రీనివాస్ కీర్తి పురస్కారం అందుకున్నారు. వివిధ రంగాల్లో కృషి చేసిన వ్యక్తులకు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఏటా అందించే కీర్తి పురస్కారాల్లో భాగంగా తోటి స్నేహితులతో కలిసి స్వచ్ఛందంగా గ్రామంలో గ్రంథాలయాన్ని స్థాపించి 18ఏళ్ళుగా విజ్ఞాన సేవలు అందిస్తూ, తెలుగు రాష్ట్రాల్లోని తనకున్న పరిచయాలతో యువకుల్లో చైతన్యం నింపి గ్రంథాలయాల ఏర్పాటుకు కృషి చేసిన చిట్యాల మండల వాసి అనుముల శ్రీనివాస్‌ను గ్రంథాలయ కర్తగా ఎంపిక చేసింది. గురువారం వర్సిటీలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో నిర్వహించిన కీర్తి పురస్కారాల ప్రధానోత్సవంలో తెలంగాణ రాష్ట్ర జ్యూడీషియల్ డైరెక్టర్ మంగారి రాజేందర్, విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య తంగెడ కిషన్‌రావు, రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేష్ ముఖ్య అతిథులుగా హాజరై శ్రీనివాస్‌ను శాలువాతో సత్కరించి, అయ్యంకి వెంకట



రమణయ్య స్మారకపురస్కారం, రూ. 5,116లు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రంథాలయ కర్తగా కీర్తి పురస్కారం అందుకోవడం ఆనందంగా ఉంది. ఈ పురస్కారాన్ని తన స్వగ్రామమైన గుండ్రాంపల్లి గ్రామానికి అంకితం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.




## కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన వేముల వీరేశం

కేతేపల్లి, మార్చి 21, ప్రభాతవార్త:



ఇటీవల అనారోగ్యంతో మరణించిన కేతేపల్లి మండల కొత్తపేట గ్రామానికి చెందిన ఉయ్యాల మంగమ్మ దశదిన కర్మకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.

## "పోషణ్ భి పఢాయి భి" ఘనంగా పోషక పక్షం కార్యక్రమం

నార్కట్‌పల్లి, మార్చి 21 ప్రభాతవార్త
పోషకాలతో పాటు విద్య యొక్క ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరికీ అవగతమయ్యేలా అవగాహన కల్పించేందుకు "పోషణ్ భి పఢాయి భి" అనే నేపధ్యంతో గురువారం నార్కట్‌పల్లి మండల పరిధిలో ఘనంగా పోషక పక్షం కార్యక్రమాన్ని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా పూర్వప్రాథమిక విద్య, గిరిజన స ంప్రదాయ వంటలు, తృణ ధాన్యాల యొక్క ప్రాముఖ్యత గురించి గర్భిణీలకు, పిల్లల తల్లిదండ్రులకు వివ రించారు ముఖ్యఅతిథిగా విచ్చేసిన నకిరేకల్ ప్రాజెక్టు సిడిపిఓ ఆగా అస్రఅంజుమ్ వివరించారు.కార్యక్రమంలో భాగంగా గర్భవతులకు శ్రీమంతాలు నిర్వహించారు.అనంతరం అంగన్‌వాడీ టీచర్లకు గ్రోత్ డివైసెస్ స్టాడిమీటర్, ఇన్ఫోమీటర్, సాల్టర్‌స్కేల్, అనలాగ్ స్కేల్ వంటి పరికరాలను అందించి వాటిని ఉపయోగించి పిల్లల ఎదుగుదలకు సంబంధించి గ్రోత్ మేనేజ్మెంట్‌పై శిక్షణను ఇచ్చారు.కార్యక్రమంలో సిహెచ్ఓ శ్రీరాములు, సూపర్ వైజర్లు సరిత, అంజమ్మ, బ్లాక్ కోఆర్డినేటర్ ప్రేమ్ సాగర్, అంగన్‌వాడి టీచర్లు, గర్భిణీలు, ఐసిడిఎస్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## లింగయ్యను పరామర్శించిన ఎమ్మెల్యే

నార్కట్‌పల్లి, మార్చి 21 ప్రభాతవార్త



మండలంలోని పోతినేనిపల్లి గ్రామానికి చెందిన ఆవుల లింగయ్య అనారోగ్యం కారణంగా చికిత్స పొందుతూ ఇంటివద్దనే విశ్రాంతి తీసుకుంటున్నారు. గురువారం స్థానిక శాసన సభ్యులు వేముల వీరేశం ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ఆర్థిక సహాయాన్ని అందజేసి తాముున్నామని ధైర్యాన్ని కలిగించారు.ఆయన వెంట స్థానిక నాయకులు మాజీ జడ్‌పిటిసిలు అలుగుబెల్లి రవీందర్ రెడ్డి,దూదిమెట్ల సత్తయ్య యాదవ్, పుల్లెంల అచ్చాలు గౌడ్, పశుపతి పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వ చేసిన పిడిఎస్ బియ్యం పట్టివేత

నార్కట్‌పల్లి, మార్చి 21 ప్రభాతవార్త



పిడిఎస్ బియ్యంను అక్రమంగా నిల్వ ఉంచారనే పక్కా సమాచారంతో గురువారం నార్కట్‌పల్లి ఎస్సై అంతిరెడ్డి నేతృత్వంలో మండల కేంద్రంలోని ధనలక్ష్మి రైస్ మిల్‌పై దాడి చేయగా 68 బస్తాలలో నిలువ ఉంచిన దాదాపు 30 క్వింటాళ్ళ పిడిఎస్ బియ్యంను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## మద్రాసు ఫిల్టర్ కాఫీ హోటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే వేముల

చిట్యాల రూరల్, మార్చి 21, ప్రభాతవార్త:



నిరుద్యోగులు స్వయం ఉపాధి పొందుతూ ఇతరులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలం లోని వెలిమినేడు గ్రామపరిధిలోని జాతీయ రహదారి పక్కన నార్కట్ పల్లి మండలంలోని ఎల్లారెడ్డిగూడెంకు చెందిన యెల్లందు లింగస్వామి, నవీన్ నూతనంగా ఏర్పాటు చేసిన మద్రాస్ ఫిల్టర్ కాఫీ హోటల్‌ను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా హోటల్ యజమానులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. శుచి, శుభ్రతతో కూడిన రుచికరమైన కాఫీని అందజేసి వినియోగదారులను ఆకట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నార్కట్‌పల్లి, చిట్యాల మండల అధ్యక్షులు బత్తుల ఊశయ్య, గుడిపాటి లక్ష్మీనర్సింహ, నాయకులు వడ్డె భూపాల్‌రెడ్డి, అంతటి నర్సింహ గౌడ్, బొంతల అంజిరెడ్డి, ఆవుల యాదయ్య, చెరుకు స్వామి, కొంపల్లి వెంకటరెడ్డి, దూదిమెట్ల సత్తయ్య, పల్లె నరేందర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, కాటం సత్తయ్య, బొడిగె స్వామి, పరమేష్, బింగి శ్రీను, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన బత్తుల మల్లేష్‌గౌడ్

చిట్యాల రూరల్, మార్చి 21, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని సిఎం నివాసంలో చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తుల మల్లేశం గౌడ్ టిపిసిసి ప్రచార కమిటి చైర్మన్ మాజీ ఎంపి మధుయాష్కీ గౌడ్‌తో కలిసి గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## రజాకార్ ప్రతి ఒక్కరూ చూడాల్సిన సినిమా

చిట్యాల, మార్చి 21, ప్రభాతవార్త:



పిల్లలకు మన ఆచారాలను, సంస్కృతితో పాటు మన తెలంగాణ గడ్డ చరిత్ర, పరాక్రమం, త్యాగం, పోరాటాల గురించి చెప్పాలిన బాధ్యత మనపై ఉందని ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ మేడి హరికృష్ణ పేర్కొన్నారు. గురువారం ఆయన చిట్యాల మండల కేంద్రంలో సినిమా టాకీస్‌లో రజాకార్ సినిమా వీక్షించిన అనంతరం మాట్లాడారు. ఇన్ని సంవత్సరాలుగా తొక్కి వేయబడ్డ మన తెలంగాణ చరిత్రను చెప్పాలంటే ఈ రజాకార్ సినిమా చూపించాల్సిందేనని నిజాం ప్రభుత్వ నిరంకుశ, రాజరికపాలన, రజాకార్ల అరాచకాలు, చాలా చక్కగా కళ్ళకు కట్టినట్లు చూపించారు. ఈ చిత్రనిర్మాత, దర్శకులు యాట సత్యనారాయణ, గూడూరి నారాయణరెడ్డి, నల్లగొండ జిల్లా కావడం జిల్లాకే గర్వకారణమన్నారు. చిత్రబృందానికి సాంకేతిక నిపుణులకు మా సంస్థ తరపున ప్రత్యేక అభినందనలు తెలుపుతూ తెలంగాణ గడ్డమీద పుట్టిన ప్రతి ఒక్కరు ఈ సినిమా చూడాలని కోరారు.

## చతుర్ముఖ సాయిబాబా విగ్రహం ఏర్పాటుకు భూమిపూజ



చిట్యాల రూరల్, మార్చి 21, ప్రభాతవార్త: చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామ పరిధిలోని జాతీయ రహదారి పక్కనున్న శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో ఆలయ నిర్వాహకులు చతుర్ముఖ సాయిబాబా విగ్రహం ఏర్పాటుకు గురువారం శాస్త్రోక్తంగా భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో నార్కట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తుల ఊశయ్య గౌడ్ ఆలయ నిర్వాహకులు, సాయి సేవకులు భోజరాజు, యిమ్మడి వెంకటేశ్వర్లు, తేరటుపల్లి హనుమంతు, పూల పెద్దయ్య, సత్తిరెడ్డి, రవి, పల్లె నరేందర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, బొడిగె స్వామి, పరమేష్, బింగి శ్రీను, సతీష్, రాజిరెడ్డి, నర్సింహ, లక్ష్మణ్, మధు, గణేష్, బింగి సాయిరాం తదితరులు పాల్గొన్నారు.




# అంచెలంచెలుగా ఎదిగినా..

## సీపీఎం అభ్యర్థిగా ఎండి.జహంగీర్





భువనగిరి ప్రభాతవార్త: భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం సీపీఎం అభ్యర్థిగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్‌ను రాష్ట్ర కమిటీ బుధవారం ప్రకటించింది. వారి స్వగ్రామం యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం మునిపంపుల గ్రామం, వ్యవసాయ కూలీలు కుటుంబం మహబూబ్‌అలీ, బీజన్ బీలకు 1970లో జహంగీర్ జన్మించారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసిన జహంగీర్ విద్యార్థి దశ నుండి ఎస్ఎఫ్ఐలో చేరి, డివైఎఫ్ఐ ఇతర ప్రజా సంఘాలతో పాటు పార్టీ పూర్తికాలం కార్యకర్తగా పనిచేస్తున్నారు. తండ్రి మహబూబ్ అలీ వామపక్ష ఉద్యమంలో భాగంగా కరువు దాడులు చేసిన వ్యక్తి, జొన్నల లారీని అడ్డగించి ప్రజలకు వాటిని పంచిన వ్యక్తిగా, పోలీసుల నిర్బంధాలను ఎదుర్కొన్న తన తండ్రి జహంగీర్ మనసులో తనదైన ముద్ర వేశారు. దీంతో అతను వామపక్ష భావజాలం వైపు మరలడానికి అదొక కారణంగా పేర్కొనవచ్చును. తన స్వగ్రామమైన మునిపంపుల గ్రామానికి సర్పంచ్‌గా పనిచేసి ప్రజల మన్ననలు పొందారు. ఉద్యమాలే ఊపిరిసీపీఎం భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి.జహంగీర్ ప్రజా సమస్యలను గుర్తించడం వాటి పరిష్కారం కోసం ప్రజలను చైతన్యవంతం చేయడం, ప్రభుత్వం అధికారులపై, ప్రజాప్రతినిధులపై ఒత్తిడి తీసుకురావడానికి ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం ఆయన దినచర్య. ప్రస్తుతం సీపీఎం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శిగా పనిచేస్తున్నారు. ఈ ప్రాంతానికి సుపరిచితులు, జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం జిల్లా వ్యాప్తంగా సీపీఎం బృందంలో తను పాల్గొని పాదయాత్ర నిర్వహించి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ఆ సమస్యల పరిష్కారం కోసం సీపీఎం చేసిన దశలవారీగా ఆందోళన కార్యక్రమంలో అగ్ర భాగాన నిలిచి ముందుకు సాగారు. గంధమల్ల రిజర్వాయర్‌ను నిర్మించాలని, ఈ ప్రాంత రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించాలని, మూసి కాలువల ప్రక్షాళన, బునాది గాని, పిలాయి పల్లి కాలువ, ధర్మారెడ్డి కాల్వల కోసం, ఎయిమ్స్‌లో వైద్య సౌకర్యాలు అందించాలని, బస్వాపురం ప్రాజెక్టు పూర్తి చేయాలని, భూ నిర్వాసితులకు నష్టపరిహారం అందించాలని అనేక పోరాటాలు నిర్వహించారు. పరిశ్రమల కాలుష్యంపై స్థానిక యువతకు స్థానికంగా ఉద్యోగం కల్పించాలని, భువనగిరి రైల్వే స్టేషన్‌లో రైళ్ల నిలిపివేత కోసం, రవాణా సదుపాయాలు మెరుగుపరిచే విధంగా బస్సులు ఏర్పాటు చేయాలని నిర్వహించిన పోరాటాల్లో పాల్గొన్నారు. కార్మిక, కర్షక, సంఘటిత అసంఘటిత కార్మికుల హక్కుల కోసం పనిచేశారు. ప్రజానాట్యమండలి కళాకారుడిగా పనిచేయడంతో ఈ ప్రాంత చరిత్ర, ప్రజా సంస్కృతి కళారూపాలపై, ప్రజల ఆర్థిక రాజకీయ సామాజిక స్థితిగతులపై అవగాహన కలిగి ఉన్న వ్యక్తి, దేవాదాయ భూముల పరిరక్షణ కోసం, అటు వక్ఫ భూముల పరిరక్షణ కోసం, ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం సిపిఎం నిర్వహించిన ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్నారు.

## బుద్ధవనం సందర్శించిన జిల్లా అటవీశాఖ అధికారి



నాగార్జునసాగర్, మార్చి 21, ప్రభాతవార్త: నాగార్జునసాగర్‌లోని బుద్ధవనాన్ని గురువారం నల్లగొండ జిల్లా అటవీశాఖ అధికారి పి.రాజశేఖర్ కుటుంబ సమేతంగా సందర్శించారు. ఈ సందర్భంగా బుద్ధవనంలోని బుద్ధచరిత వనం, స్థూపవనం, ధ్యానవనాన్ని సందర్శించిన అనంతరం మహాస్థూపాన్ని దాని అంతర్భాగంలోని ధ్యాన మందిరాన్ని వీక్షించారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ బుద్ధవనం విశేషాలను, చారిత్రక అంశాలను వివరించారు. అనంతరం వీరు నాగార్జునకొండ మ్యూజియాన్ని సందర్శించారు. వీరితో పాటు స్థానిక అటవీశాఖ అధికారులు ఉన్నారు.

## ఏరియా ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే బిఎల్ఆర్



మిర్యాలగూడ, మార్చి 21 ప్రభాతవార్త : మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిని గురువారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) ఆకస్మికంగా తనిఖీ చేశారు. డ్యూటీ డాక్టర్ అందుబాటులో లేకపోవడం, ఆసుపత్రి ప్రాంగణం అపరిశుభ్రంగా ఉండడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. డాక్టర్ గైర్హాజర్‌పై డిప్యూటీ డిఎంహెచ్ఓకు ఫిర్యాదు చేసి మాట్లాడారు. పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుందని, సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలన్నారు. రోగులకు వైద్య సేవలు అందించడంలో అలసత్వం వహిస్తే సహించేది లేదన్నారు.

# లయన్స్‌క్లబ్ సేవలు నిరంతరం కొనసాగించాలి



డైమండ్ శ్రీనివాస్ సేవలు అభినందనీయం: ఎమ్మెల్యే బిఎల్ఆర్



మిర్యాలగూడ, మార్చి 21 ప్రభాతవార్త : స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగుల వెంట వచ్చే సహాయకులకు లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రటరీ మీల్స్ అన్‌విల్స్ ప్రోగ్రాం చైర్మన్ మాశెట్టి శ్రీనివాస్(డైమండ్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్య ఉచిత అల్పాహార వితరణ కార్యక్రమం గురువారం నాటికి 500వ రోజుకు చేరుకుంది. లయన్స్‌క్లబ్ మిర్యాలగూడ లయన్ వందనవు ప్రతాప్ పుట్టిన రోజు సందర్భంగా మాజీ అధ్యక్షులు దాతృత్వం వహించారు. సుమారు 300మందికి అల్పాహారం అందజేశారు. ముఖ్యఅతిథిగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్), మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ లయన్ తీగల మోహన్‌రావు, డిస్ట్రిక్ట్ గవర్నర్ శివప్రసాద్, డైరెక్టర్, కో-ఆర్డినేటర్ రాధాకృష్ణ, మాజీ డిస్ట్రిక్ట్ గవర్నర్ కె.ఎన్.ప్రసాద్, లయన్స్ క్లబ్‌మిర్యాలగూడ అధ్యక్షులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు లయన్ కర్నాటి రమేష్‌లు హాజరయ్యారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 500 రోజుల నుండి నిరంతరంగా నిత్య అల్పాహార వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మాశెట్టి శ్రీనివాస్, టీమ్ సభ్యులకు అభినందనలు తెలిపారు. అనంతరం శ్రీనివాస్, టీమ్ సభ్యులు ఎమ్మెల్యే బిఎల్ఆర్‌కు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సెక్రటరీ లింగయ్య, బాబురావు, మురళీధర్‌రెడ్డి, ముక్కపాటి వెంకటేశ్వర్‌రావు, గుండా రామారావు, జగన్మోహన్‌రావు, బి.ఎం.నాయుడు, లయన్స్ క్లబ్ సిజెఎస్ఎస్ దివ్యాంగ చార్టర్ అధ్యక్షులు కోల సైదులుముదిరాజ్, రాంబాబు, శంకర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, విజయభాస్కర్, శంకర్‌నాయక్, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# నక్కలగండి, డిండి, పెండ్లిపాకల ప్రాజెక్టులు త్వరలోనే పూర్తి చేస్తాం: ఎమ్మెల్యే బాలునాయక్



కొండమల్లేపల్లి, మార్చి 21 ప్రభాతవార్త: కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని మన కార్యాలయం మనందరి కార్యాలయంలో గురువారం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నుండి మాజీ ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరికి ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ కా ంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో కొండమల్లేపల్లి గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యులు కోడిదాల వెంకటయ్య, వస్కుల శ్రీను, ముత్తోజు జయశంకర్, తోటపల్లి కిరణ్, గుడి తండాకు చెందిన పెళ్లిపాకల ప్రాజెక్టు మత్స్యశాఖ చైర్మన్ సక్రునాయక్, మత్స్యశాఖ మాజీ చైర్మన్ బాలునాయక్‌లతో పాటు సుమారు 50మంది మాజీ ప్రతినిధులు, ముఖ్య నాయకులు బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గంలో ఎన్నో ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న నక్కలగండి ప్రాజెక్టు, డిండి ఎత్తిపోతల ప్రాజెక్టు, పెండ్లిపాకల రిజర్వాయర్ రానున్న రెండేళ్లలో పూర్తి చేస్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని శక్తిగా ఎదిగిందని నల్లగొండ కాంగ్రెస్ పార్లమెంటు అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి లక్ష ఓట్ల మెజార్టీతో గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరికి సరైన గుర్తింపు ఉంటుందని కొత్త పాత అని తేడా లేకుండా అందరం కలిసి పనిచేయాలని కొండమల్లేపల్లి నుండి పార్లమెంటు ఎన్నికల్లో సుమారు 20వేల భారీ మెజార్టీ ఇవ్వాలన్నారు. కొండమల్లేపల్లి మండలాన్ని త్వరలో మోడల్ సిటీగా తీర్చిదిద్దామని ఎన్నికల కోడ్ పూర్తి అయిన తరువాత పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేద్దామన్నారు. ఈ కార్య క్రమంలో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్‌రెడ్డి, జడ్పీటీసీ సలహాదారు పసునూరి యుగేందర్‌రెడ్డి, ఎంపీటీసీ జగన్‌నాయక్, మాదుగుల యాదగిరి, గంధం సురేష్, ఏరుకొండ రాము, మంగ్యానాయక్, చందా ధనుంజయ, చందూరు వెంకటేశ్వర్లు, లాలునాయక్, మదునాయక్, గుమ్మడవల్లి జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన యాదాద్రి బ్రహ్మోత్సవాలు












## వైభవోపేతంగా డోలోత్సవం
## శ్రీస్వామి వారి సేవలో తరించిన భక్తజనం
## మంత్రముగ్ధులను చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** యాదాద్రిభువనగిరి జిల్లా యాదగిరిగుట్టపై వేంచేసిన స్వయంభు శ్రీయాదగిరి లక్ష్మీనరసింహాస్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈ నెల 11వ తేదీన అత్యంత వైభవోపేతంగా ప్రారంభమయ్యాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీస్వామి వారు రోజుకో అలంకారంలో దర్శనమివ్వగా, రోజుకో ప్రత్యేక క్రతువులను అర్చకస్వాములు నిర్వహించారు. కాగా ఈ బ్రహ్మోత్సవాలు గురువారం అత్యంత వైభవోపేతంగా ముగిసాయి. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం శ్రీస్వామి వారి నిత్యారాధనల అనంతరం ఉదయం అష్టోత్తర శతఘటాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. సాయంకాలం శ్రీస్వామి వారి ఆలయంలో నిత్యారాధనల అనంతరం శ్రీస్వామి శృంగాల డోలోత్సవంను దేవస్థాన ప్రధానార్చకులు, ఉప ప్రధానార్చకులు, అర్చకబృందం, వేదపండితులు, పారాయణీకులు అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. అనంరతం ఉత్సవసమాప్తి గావించారు. రాత్రి డీ.లక్షణాదేవి బృందం ఆధ్వర్యంలో నిర్వహించే శృంగార డోలోత్సవం మంత్రముగ్ధులను చేసింది. ఈ వేడుకలలో ముగింపు సందర్భంగా యాదగిరిగుట్టకు భక్తులు పోటెత్తారు. దేవస్థాన ఆవరణంలో వివిధ కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలలో దేవస్థాన అనువంశిక ధర్మకర్త బీ.నరసింహమూర్తి, కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కర్‌రావు, ఉప కార్యనిర్వహణాధికారి, సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, ఆలయ అధికారులు ఉద్యోగ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.






## ముగిసిన శీతాకాల సేవా శిబిరం

*మిర్యాలగూడ, మార్చి 21 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణంలోని కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీకళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-1 అధ్వర్యంలో మిర్యాలగూడ మండలం యాద్గార్పల్లి గ్రామంలో వారం రోజులుగా చేపట్టిన శీతాకాల శిబిరం గురువారంతో ముగిసింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ బిక్షమయ్య, ప్రోగ్రాం అఫీసర్ నర్సింగ్ కోటయ్యలు వాలంటీర్లకు ప్రశంసపత్రాలు అందజేసి మాట్లాడారు. పచ్చదం, పరిశుభ్రత విద్యవైద్య అరోగ్యం ఓటు మూఢనమ్మకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం పట్ల అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో ఐక్యూకో-అర్డినేటర్ రామిరెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ పి.ప్రాన్సిస్, ఎగ్జామిషన్ కో-అర్డినేటర్ డాక్టర్ జి.నరేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి విజయ్కుమార్, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు శైలజ, ప్రైమరీ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, చారి తదితరులు పాల్గొన్నారు.




## పిఏసిఎస్ పాలకవర్గం సమావేశం

*హుజూర్నగర్రూరల్ మార్చి 21 ప్రభాతవార్త*

మండలపరిధిలోని బూరుగడ గ్రామంలోని ప్రాధమిక వ్యవసాయ సంఘంలో గురువారం పిఏసిఎస్ పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈనెల30న జరిగే తెలంగాణ రాష్ట్ర సహకార మార్కెటింగ్ సమాఖ్య 1వ సర్వసభ్య సమావేశానికి బూరుగడ్డ పిఏసిఎస్ సంఘం ప్రతినిధిగా సంఘ కార్యదర్శి కె.వెంకటేశ్వర్లును పంపించడానికి సంఘ పాలకవర్గ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించినట్లు తెలిపారు.

## ఇందుగుల గ్రామాన్ని సందర్శించిన డిఎం, హెచ్ఓ కొండల్రావు

*మాడ్గులపల్లి ప్రభాతవార్త:*



మాడ్గులపల్లి మండలం ఇందుగుల గ్రామంలో గత మూడు నెలలుగా జ్వరల బారినపడి ప్రజలు అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కొండల్ రావు గురువారం గ్రామాన్ని సందర్శించారు. కలుషిత నీరు త్రాగకుండా సురక్షితమైన నీటిని సేవించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి దోమలనుంచి రక్షణ పొందాలన్నారు. వేసవిలో ఎండల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోని ఆరోగ్యాంగ ఉండాలని సూచించారు.

## చిరుధాన్యాల వినియోగంతో సంపూర్ణ ఆరోగ్యం

*త్రిపురారం,21మార్చి,ప్రభాతవార్త:*



ప్రస్తుత సమాజంలో కలుషితమైన ,కాలుష్యమైన ఆహార పదార్థాల విని యోగంవల్ల ఆరోగ్యం దెబ్బతింటుందని వాటిని అదిగమించేందుకు చిరుధాన్యాల వినియోగం పెంచాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ ఫరీదాబేగం అన్నారు. పోషణ్ పక్షోత్స వాలలో భాగంగా గురువారం మండలంలోని గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీస్త్రీలు,బాలింతలు ,చిన్నారులు ,కిశోర బాలికలతో పాటు మహిళలందరూ వయసుతో సంబంధం లేకుండా సేంద్రీయ సాగుద్వారా లభించే చిరుధాన్యాల వినియోగాన్ని పెంచి సంపూర్ణ ఆరోగ్యం పొందాలన్నారు. అనంతరం ఫ్రీస్కూల్ కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ప్రమీల,ఉన్నారు.

## రేపు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

*త్రిపురారం,21మార్చి,ప్రభాతవార్త:*

మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 23న ఉదయం 11గంటలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపిపి అనుముల పాండమ్మ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఇంచార్జ్ ఎంపిడివో వాసంశెట్టి సత్యప్రభ తెలిపారు.గురువారం స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ సమావేశానికి వవిద శాఖల మండల స్థాయి అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలతో సకాలంలో హాజరు కావాలన్నారు.ఆమె వెంట ఇంచార్జ్ ఎంపిడివో కోడిరెక్క రాజేందర్,సీనియర్ అసిస్టెంట్ తాటి శ్రీనివాస్,తదితరులు ఉన్నారు.

## రూ.3,04,327 నగదు పట్టివేత

*మిర్యాలగూడ, మార్చి 21 ప్రభాతవార్త*



పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో భాగంగా గురువారం మిర్యాలగూడ టూటౌన్ పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. మిర్యాలగూడ టూటౌన్ సిఐ నాగార్జున తన సిబ్బందితో కలిసి నందిపహాడ్ బైపాస్ వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా బైక్పై వెళ్తున్న వ్యక్తి వద్ద మూడు లక్షల నాలుగు వేల మూడువందల ఇరువై ఏడు రూపాయలు పట్టుబడినట్లు తెలిపారు. డబ్బు తరలింపుకు సంబంధించిన సరైన అధారాలు లేని కారణంగా నగదు సీజ్ చేసి జిల్లా ట్రెజరీకి తరలించినట్లు సిఐ పేర్కొన్నారు. అయన వెంట ఎస్ఐ రాంబాబు, సిబ్బంది బిటినాయక్లున్నారు.

## బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులుగా కంతుల శంకర్

*ఆలేరు ప్రభాతవార్త:*



ఆలేరు మున్సిపల్ 10వ వార్డుకు చెందిన కంతుల శంకర్కు యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులుగా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ గురువారం స్థానిక భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు శంకర్ మాట్లాడుతూ.. నా ఎన్నికకు సహకరించిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో యువత ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం చేస్తానని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీ అభ్యర్థిని గెలుపు కోసం కృషి చేస్తానని తెలిపారు. నిరంతరం పార్టీ కోసం క్రియాశీలగా పనిచేస్తానని చెప్పారు.

## 102 క్వింటాల పిడిఎస్ బియ్యం పట్టివేత

*శాలిగౌరారం ప్రభాతవార్త:*

బుధవారం ఉదయం తెల్లవారు జామున నమ్మదగిన సమాచారం మేరకు చొల్లగూడెం స్టేజి వద్ద డీసీ ఎం నెం టీఎస్ 08 యుబీ 5124 వాహనంలో అక్రమంగా తరలిస్తుండగా పీడీఎస్ బియ్యం 211 తెల్లాబస్తాలు, 102 క్వింటాలు సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దారు జ్యోతి, శాలిగౌరారం ఎస్ఐ ప్రవీణ్ ఆధ్వర్యంలో పట్టుకొని అట్టి బియ్యంను, డీసీఎంను సీజ్ చేసి నింధితులైన కూల్సొతూ నరేష్, కట్ట ప్రవీణ్లపై 6ఏ కేసు, క్రిమినల్ కేసు నమోదు చేయడం జరిగింది. పట్టుబడిన బియ్యంను ఎంఎల్ఎస్ పాయింట్ నకిరేకల్ ఇంచార్జి ఆర్ సైదులుకు తగు భద్రత నిమిత్తం అప్పగించనైనది అని తెలిపారు.






## బార్ అసోసియేషన్ ఎన్నిక ఏకగ్రీవం

*హుజూర్నగర్టౌన్ మార్చి 21 ప్రభాతవార్త*



హుజూర్నగర్ బార్ అసోసియేషన్ ఎన్నిక ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారులు మంత్రిప్రగడ సుందర రాఘవరావు, ఒట్టికూటి అంజయ్యలు గురువారం ఒక ప్రకటనలో విలేకరులకు తెలిపారు. అన్ని పదవులకు ఉపసంహరణ అనంతరం ఒక్కొక్క పదవికి ఒక్కొక్క నామినేషన్ మాత్రమే మిగిలినందున బార్ అసోసి యేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవమైనట్లు వారు తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా మరోసారి సాముల రాంరెడ్డి, ఉపాధ్యక్షులుగా జక్కుల నాగేశ్వ రరావు, ప్రధాన కార్యదర్శిగా జక్కుల వీరయ్య, క్రీడలు, సాంస్కృతిక కార్యదర్శిగా గ్చ వెంకటేష్నాయక్, కోశాధికారిగా బాణోతు సురేష్కుమార్, లైబ్రరీ కార్యదర్శిగా చిత్రం విశ్వనాధం, కార్యవర్గ సభ్యులుగా ఉదారి యాదగిరి, కమతం నాగార్జున, గొట్టె ప్రశాంత్, రామినేని వెంకటేష్లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్ని కల అధికారులు రాఘవరావు, అంజయ్యలు ప్రకటించారు. ఎన్నిక కాబడిన న్యాయవాదుల బార్ అసోసియేషన్ కార్యవర్గానికి పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎన్నికల నియమావళి అమలు చేయాలి అర్డీఓ శ్రీనివాస్రావు

*మిర్యాలగూడ, మార్చి 21 ప్రభాతవార్త*



మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఎన్నికల సిబ్బంది బిఎల్వోలు ఎన్నికల నియమావళి పకడ్బందీగా అమలు చేయాలని మిర్యాలగూడ అర్డీఓ శ్రీనివాస్రావు కోరారు. గురువారం మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని 264 పోలింగ్ కేంద్రాల బిఎల్వోలు అధికారుల సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. పిడబ్ల్యూడి ఓటర్లు పోస్టల్ బ్యాలెట్ ఓటర్లను గుర్తించి వారికి దరఖాస్తులు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ తహశీల్దార్ హరిబాబు, రూట్ అధికారులు, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## మృతదేహం బంధువులకు అప్పగింత

*మిర్యాలగూడ, మార్చి 21 ప్రభాతవార్త*

ఈనెల 20న మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామ సమీపంలో లారీ ఢీకొని మృతి చెందిన వృద్దురాలి వివరాలు గురువారం మిర్యాలగూడ రూరల్ పోలీసులు వెల్లడించారు. ఎస్ఐ నరేస్ తెలిపిన ప్రకారం..దేవులపల్లి లక్ష్మమ్మ(65)కి సంతానం లేక పట్టణ సమీపంలోని రాంనగర్బంధం వద్ద ఉన్న మేనకోడలు నిరసనమెట్ల మట్టమ్మ వద్ద ఉంటుంది. బుధవారం గూడూరు గ్రామంలో జరిగే పూజలో పాల్గొనేందుకు రోడ్డు దాటుతూ లారీ ఢీకొని మరణించింది. గురువారం మృతురాలి బంధువైన మట్టమ్మ గుర్తించగా మృతదేహాన్ని అప్పగించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## 31 లీటర్ల నాటుసారా స్వాధీనం

*మిర్యాలగూడ, మార్చి 21 ప్రభాతవార్త*

మిర్యాలగూడ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మిర్యాలగూడ మండలం ఐలాపురం గ్రామసమీపంలో గురువారం 31 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నట్లు మిర్యాలగూడ ఎక్సైజ్ సిఐ మహేశ్వర్రెడ్డి తెలిపారు. ఐలాపురం దారిలో వాహన తనిఖీలు చేస్తుండగా గ్రామానికి చెందిన భాణావత్ హుస్సేన్ అటోలు నాటుసారా తరలిస్తు పట్టుబడ్డాడరని, సారాతో పాటు అటో సీజ్ చేసి కోర్టుకు రిమాండ్ చేసినట్లు పేర్కొన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐలు రాఘువేంద్ర, ఎల్.లావణ్య, సిబ్బంది శ్రీవాణి, లతీఫ్లున్నారు.

# గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను సద్వినియోగం చేసుకోవాలి



పెన్‌పహాడ్,21మార్చి,ప్రభాతవార్త: పశువులకు అందించే గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను సద్వినియోగం చేసుకోవాలని మండల వెటర్నరీ ఇన్చార్జ్ డాక్టర్ ఎర్రంశెట్టి కిరణ్‌కుమార్ కోరారు.గరువారం దూపహాడ్ ,పొట్లపాడ్ గ్రామాలలో జాతీయ గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో భాగంగా 190 పశువులకు టీకాలను అందించినట్లు తెలిపారు.వైరస్ వల్ల వచ్చే ఈ వ్యాధి టీకాలతో మాత్రమే నివారణ ఉటుందని,రైతులు ఈ ఉచిత టీకాల పంపిణి పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో విఎల్‌ఓ శ్రీనివాస్ రెడ్డి జెవిఓ స్వరూప్, గోపాలమిత్రలు సైదయ్య,మహబూబ్ అలీ,సైదులు,వెంకన్న,నగేష్,సిబ్బంది జుబేర్‌ఖాన్,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాదిహామి కూలీలకు 200రోజుల పనులు కల్పించాలి



పెన్‌పహాడ్,21మార్చి,ప్రభాతవార్త: జిల్లాలో తీవ్ర కరువు పరిస్థితులు ఉన్నందున పనులులేక వ్యవసాయ కూలీలు ఇబ్బందులు పడుతున్నారని,వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం 200 రోజులు అన్ని గ్రామాలలో ఉపాదిహామి పనులు కల్పించి ఆదుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు డిమాండ్ చేశారు.గురువారం మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ నాగార్జున సాగర్ ఎడమ కాలువ పరిధిలో సాగర్ జలాలు రాకపోవడడం, ఎస్సారెస్పి కాలువ ద్వారా నీరు రాకపోవడంతో అక్కడక్కడా బోర్లు బావులు ఉన్న దగ్గరే వరి పంట సాగు చేశారని,వ్యవసాయంపై ఆధారపడిన వ్యవసాయ కార్మికులు వ్యవసాయ పనులు లేకపోవడంతో దుర్భర జీవితం గడుపుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు.ఈ ప్రాంతంఅలో కూలీలను ఆదుకునేందుకు 200 రోజులు ప్రతి కుటుంబానికి ఉపాది పని కల్పించి ఆదుకోవాలని అన్నారు.మండల వ్యాప్తంగా అనేక గ్రామాలలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని ప్రభుత్వం వెంటనే తాగు నీటి సమస్య పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీను,మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు,ఉపాదికూలీలు మంజుల,నీలిమ,కవిత,ఉపేంద్ర,వెంకన్న,మల్లయ్య,సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో నీటి ఎద్దడికి నివారణ చర్యలు తీసుకోవాలి

## ఎంపిపి నెమ్మాది భిక్షం




పెన్‌పహాడ్,21మార్చి,ప్రభాతవార్త: గ్రామాలలో మంచినీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపిపి నెమ్మాది భిక్షం అన్నారు.గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన సమావేశం జరిగింది.సమావేశంలో ఎంపిపి మాట్లాడుతూ ప్రత్యేక అధికారులు ,ప్రజా ప్రతినిధులు సమన్వయంతో ప్రజా సమస్యలు పరిష్కరించాలన్నారు. నాగులపహాడ్ గ్రామంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్ తీగలు వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నాయని,ఇటీవల ఈ ప్రదేశంలో ఓ రైతుకూడా మరణించడం జరిగిందని, సంబందిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంవల్లనే ప్రాణ నష్టం జరిగిందని పిఏసిఎస్ చైర్మన్ నాతాల జానకిరాంరెడ్డి సభ దృష్టికి తెచ్చారు.ఎంపిపి బిక్షం కల్పించుకొని దీనిపై వెంటనే చర్యలు చేపట్టాలని సంబందిత అధికారులకు సూచించారు. అన్ని మండల కార్యాలయాల్లో,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో,ఆయుర్వేద ఆసుపత్రిలో సమయపాలన పాటిస్తూ సకాలంలో ఉండి అధికారులు ప్రజలకు సేవలు అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి గార్లపాటి సింగారెడ్డి,ఎంపిడివో జె.వెంకటేశ్వర్‌రావు, తహసీల్దార్‌మండడి మహేందర్,పిఏసిఎస్ చైర్మన్ నాతాల జానకిరామ్‌రెడ్డి,ఎంపివో నరేష్,ఏవో కృష్ణసందీప్‌ఎంఈవో రవి, ఎపిఎం అజయ్ నాయక్,ఏపివో రవి, ఆయా శాఖల ఏఈలు,గ్రామాల ప్రత్యేక అధికారులు,ఎంపిటిసిలు,తదితరులు పాల్గొన్నారు.

# హెల్త్ క్యాంపులను ఏర్పాటుచేసి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలి

హుజూర్‌నగర్‌రూరల్ మార్చి 21 ప్రభాతవార్త హుజూర్‌నగర్ మండలంలోని అన్ని గ్రామాలలో హెల్త్ క్యాంపులు ఏర్పాటుచేసి సీజనల్ వ్యాధుల నుండి ప్రజల ఆరోగ్యాన్ని రక్షించాలని సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ ప్రభుతాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో జరిగిన సిపిఎం జనరల్ బాడీ సమావేశంలో ఆ యన మాట్లాడుతూ మండలవ్యాప్తంగా అన్ని గ్రామాలలో రెండు, మూడు నెలలనుండి విష జ్వరాలు, కీళ్లనొప్పులు వచ్చి ప్రజలు ఇబ్బంది పడుతున్నా ప్రభుత్వం, వైద్యాధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉన్న డాక్టర్లు, హెల్త్ అసిస్టెంట్లు ఆయా గ్రామాల్లో హెల్త్ క్యాంపులు పెట్టి గ్రామాలలో విస్తరిస్తున్న విష జ్వరాలను అరికట్టే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న అనారోగ్య సమస్యలు అధికారులకు ఏ మాత్రం పట్టనట్లుగా ఉంటున్నారని విమర్శించారు. డాక్టర్లు, హెల్త్ అసిస్టెంట్లు, గ్రామాలలో విస్తరించిన జ్వరాలను అదుపు చేసేందుకు ఏదో ఒక గ్రామంలోహెల్త్ క్యాంప్‌లు ఏర్పాటు చేసి రోగుల నుండి బ్లడ్ తీసుకొని పోవడమే తప్ప తిరిగి రోగుల వద్దకు రిపోర్ట్‌లు మాత్రం చేరే పరిస్థితి లేదన్నారు. డాక్టర్లు అనుసరిస్తున్న నిర్లక్ష్యం మూలంగా ప్రజలకు ప్రభుత్వ హాస్పటల్ మీద నమ్మకం లేక ప్రైవేట్ హాస్పటల్స్‌లో చూపించుకోలేక అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యానికి డబ్బులు లేక కొన్నిచోట్ల ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రతి గ్రామంలో రెండు, మూడు రోజులు హెల్త్ క్యాంప్‌లు ఏర్పాటు చేసి విష జ్వరాలు, కీళ్లనొప్పులను అరికట్టే ప్రయత్నం చేసి ప్రజలను ఆదుకోవాలని కోరారు.. మండల కమిటి సభ్యులు చందాల భిక్షం, మేగడ రాములు, వెంకటయ్య, కాల్వ వెంకటేశ్వర్లు, మా ధవరావు, గోపి, కోటేశ్వరరావు, అనంతుల వెంకట్‌నారాయణ, సైదులు, రాములు, లింగయ్య పాల్గొన్నారు.






# సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

పెన్‌పహాడ్,21మార్చి,ప్రభాతవార్త:



మండల పరిధిలోని నాగుల పహాడ్ గ్రామంలో స్మశానవాటిక వద్ద సిసి రోడ్డు నిర్మాణానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం నుండి రూ.5లక్షల నిధులు మంజూరు కావడంతో గురువారం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఒగ్గు దేవయ్య పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, ఈ నిధులు రావడానికి సహకరించిన మాజి మంత్రి ,పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్‌రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు తూముల సురేష్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు పెరపంగి కోండలు,దుర్గయ్య,సోమయ్య,వీరయ్య, లింగయ్య,వెంకన్న, నాగరాజు, కోటయ్య,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో తాగు నీటి సమస్య రాకుండా చేయాలి

## తహసీల్దార్ శ్రీనివాస్‌రావు

నూతనకల్,21మార్చి,ప్రభాతవార్త:



వేసవికాలం సమీపించినందున గ్రామాలలో త్రాగునీటి సమస్యలు రాకుండా చేయాలని తహసీల్దార్ శ్రీనివాసరావు, అన్నారు.గురువారం మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో తాగునీటికి సంబందించిన బోర్లను,హ్యాండ్ పంప్‌లను పరిశీలించి గ్రామాలలో నీటి కొరత లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ గుండురావు,ఆర్ఐ ప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సాయినాధుని పల్లకీ సేవ ఉత్సవం

మేళ్లచెరువు మార్చి 21 ప్రభాతవార్త స్థానిక శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం పల్లకీసేవ ఉత్స వములు, పంచామృత అభిషేకములు, సహస్రనామ అర్చనలు, హారతులు, గుడిసేవలు, విశేష పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్య క్రమాలలో కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, సురేంద్రశర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రాజాపేట మండలంలో తల్లుల కమిటీలు

రాజాపేట ప్రభాతవార్త:

పోషణ్ పక్వాడలో భాగంగా గురువారం రాజాపేట మండల కేంద్రంలో బేగంపేట, పిట్టలగూడెం గ్రామాలలో తల్లుల సమావేశాలు ఏర్పాటు చేశారు. రాజాపేట అంగన్వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ రమణ అధ్యక్షతన తల్లుల సమావేశం ఏర్పాటు చేసి తల్లులకు పోషకాహారంపై అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరూ తమ ఇండ్లలో పెరటి తోటను పెంచుకోని ఎలాంటి కెమికల్ మందులు వాడకుండా సేంద్రియ ఎరువులతో కూరగాయల, పండ్ల చెట్లను పెంచి ప్రతిరోజు భోజనంలో వాటిని చేర్చాలని వివరించారు. అంగన్వాడీ టీచర్లు పార్వతి, భాగ్య, భారతి, చంద్రకళ, విజయలక్ష్మి, చంద్రకళ, ప్రభావతి, వసంత ఐసిడిఎస్ సేవలపై పూర్తి అవగాహన కల్పిస్తూ



ప్రభుత్వం ఐసిడిఎస్ ద్వారా అందిస్తున్న సేవలను పూర్తిగా వినియోగించుకోవాలని తల్లులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం, భవిత సెంటర్ కోఆర్డినేటర్ సంధ్యారాణి, ఏపిఎం నరసింహ, శ్రీనివాస్, తల్లులు, కిశోర బాలికలు ఉన్నారు.




## ఎస్సార్ కళాశాల విద్యార్ధుల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం రఘునాథపురం గ్రామ పరిధిలో ఆలేరు ఎస్సార్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గురువారం క్యాంపు కొనసాగించారు. రెండవ రోజు కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ఆలేరుకు చెందిన ఎస్ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఏడు రోజుల ప్రత్యేక శిబిరంలో భాగంగా శ్రీరామలింగేశ్వర గీత ఆశ్రమం రామస్వామిగుట్ట వద్ద విద్యార్థులు అనేక సేవా కార్యక్రమాలు చేశారు. అందులో భాగంగా దేవాలయ ప్రాంగణం శుభ్రపరచడం పూల చెట్లకు పాదులు వేయడం ఆశ్రమానికి వచ్చే భక్తులకి అడ్డుగా ఉన్న కంపచెట్లు తొలగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కమిటీ రమేష్ మాట్లాడుతూ.. సమాజసేవతో పాటుగా ఆధ్యాత్మిక భావాన్ని కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రోగ్రాం అధికారి



సింగం అనిల్ కుమార్, ఆశ్రమ పీఠాధిపాతి సదానంద స్వామి వారు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు.

## బీజేపీ మండల సోషల్ మీడియా కన్వీనర్‌గా ప్రదీప్

మోటకొండూర్ ప్రభాతవార్త:



మోటకొండూర్ భారతీయ జనతా పార్టీ మండల సోషల్ మీడియా కన్వీనర్‌గా శనిగరం ప్రదీప్‌ని నియమిస్తూ బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పన్నల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ మండల అధ్యక్షులు తండ కృష్ణ గౌడ్ గురువారం మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. నాపై నమ్మకం ఉంచి నాకు బాధ్యత అప్పజెప్పినటువంటి మండల అధ్యక్షులకు తండ కృష్ణకు పన్నాల చంద్రశేఖర్ రెడ్డికి అదేవిధంగా నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మండల నూతన కన్వీనర్ ప్రదీప్ మాట్లాడుతూ.. పార్టీ అప్పగించిన బాధ్యతలను తప్పకుండా పాటిస్తానని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల అశోక్, ఆలేటి నాగరాజు, భుమండ్ల సతీష్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శిగా మేకల పాండు

తుర్కపల్లి ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శిగా మేకల పాండు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ గురువారం నియమకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాండు మాట్లాడుతూ.. పార్టీ కట్టబెట్టిన పదవికి కట్టుదిట్టంగా ఉంటూ పార్టీ అభివృద్ధికి పని చేస్తానని, రాబోయే ఎంపీ ఎలక్షన్‌లో ఎంపీ అభ్యర్ధిని అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు కృషి చేస్తానని అన్నారు. నా నియామకమానికి సహకరించిన పార్టీ పెద్దలందరికీ ప్రద్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీ పట్టివేత

వలిగొండ ప్రభాతవార్త:



మండలంలోని గోకారం గ్రామ శివారులోని మూసీ నది నుండి ఏలాంటి ఆనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీని విశ్వసనీయ సమాచారం మేరకు స్థానిక పోలీసులు దాడులు నిర్వహించి పట్టుకోని లారీ డ్రైవర్ శివ శంకర్‌ను, లారీని పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డి.మహేందర్ లాల్ గురువారం తెలిపారు.

## పార్లమెంటు ఎంపీ సీటు బీసీలకే కేటాయించాలి

వలిగొండ ప్రభాతవార్త:



యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పార్లమెంటు సీటును అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు కేటాయించాలని బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. అన్నారు. ఓట్లు వేసేది మేము సీట్లు మీవా అని ఆయన ప్రశ్నించారు. బీసీలకు టికెట్ ఇవ్వకుంటే తమ సత్తా ఏమిటో చూపిస్తామని ఆయన అన్నారు.

## వీరారెడ్డిపల్లి పల్లె దావాఖానను సందర్శించిన ఎంపీపీ

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలోని పల్లె దవాఖానను గురువారం ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వీరారెడ్డిపల్లిలో పనిచేస్తూ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, వారిపై కలెక్టర్‌కు, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్ యాదవ్, వీరారెడ్డిపల్లి పల్లె దావకాన డాక్టర్ రాహుల్, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## రాజాపేటలో శ్రీ శివ దుర్గ పిరమిడ్ ధ్యానం కోసం పెరుగుతున్న భక్తులు

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల కేంద్రంలో శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఎదురుగా నిర్మించిన శ్రీ శివ దుర్గ పిరమిడ్‌లో ధ్యానం చేసేందుకు ప్రజల సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. గురువారం ఉదయం నిర్వహించిన ధ్యానం సందర్భంగా నిర్వాహకులు గౌటే బాలరాజు, గొట్టిపాముల వెంకటేశంలు మాట్లాడుతూ.. పిరమిడ్ ధ్యాన మందిరంలో పాల్గొన్న వారికి దీర్ఘకాలిక వ్యాధుల పట్ల ఉపశమనం, ఆరోగ్యంగా, ఉల్లాసంగా ఉండడం మనశ్శాంతి, ఏకగ్రాతలతోపాటు అనేక మంచి ఫలితాలు ఇస్తున్నాయని చెప్పారు. ఉదయం ఆరు గంటల నుంచి ఏడు గంటల వరకు పిరమిడ్‌లో ధ్యానం కొనసాగుతుందని తెలిపారు.

## ఆర్‌విఎం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం


రాజాపేట ప్రభాతవార్త:

ఆర్‌విఎం ఆధ్వర్యంలో గురువారం రాజాపేట మండలం రఘునాథపురం గ్రామ పద్మశాలి సంఘం వద్ద ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఆర్‌విఎం డాక్టర్ సిబ్బంది మాజీ సర్పంచ్ శ్రావణ్ కుమార్, ఎంపీటీసీ రేణుక పెంటయ్య గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు రమేష్, శ్యామలాభాస్కర్, మరమైనసోమయ్య, చంద్రయ్య, ఆంజనేయులు, నగేష్ పాల్గొన్నారు.



## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌కు సన్మానం

గుండాల ప్రభాతవార్త:



నూతనంగా ఎన్నికైన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగారిగారి ప్రీతంను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుండాల మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పలపల్లి సోమన్న, మండల యూత్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తాండ్ర విజయ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ చిప్పలపల్లి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## అంత్యక్రియ ఖర్చులకు ఎమ్మెల్యే కుంభం చేయూత

వలిగొండ ప్రభాతవార్త:

మండలంలోని చిత్తాపురం గ్రామానికి చెందిన వల్లమల్ల పెద్ద నర్సింహ మృతి చెందగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ సౌజన్యంతో సమకూర్చిన రూ.5వేల ఆర్థిక సహాయాన్ని కుంభం ప్రేమలత శ్రీనివాస్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబ సభ్యులకు అంత్యక్రియ ఖర్చుల నిమిత్తం అందజేశారు. లో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పీసరి వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు కొంత ఎల్ల గౌడ్, బిక్షపతి, చిన్నం స్వామి, కందాటి సామిరెడ్డి, ఆరూర్ నర్సింహ, వెంకటయ్య, అంజయ్య, బాంద్ పాష, లక్ష్మినర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రిమి సంహారక మందు త్రాగి వ్యక్తి ఆత్మహత్య

వలిగొండ ప్రభాతవార్త:

క్రిమిసంహారక మందు త్రాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని ఎం.తుర్కపల్లి గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఎం.తుర్కపల్లి గ్రామానికి చెందిన సింగనబోయిన నర్సింహ(58) మధ్యానికి బానిసై జీవితం మీద విరక్తితో స్థానిక చెన్న చెరువు సమీపంలో క్రిమిసంహారక మందుతాగి ఆత్మహత్య చేసుకున్నట్లుగా గమనించిన స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృత దేహానికి పంచనామ నిర్వహించి, పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై డి.మహేందర్ లాల్ తెలిపారు.

# సమాజసేవ సంకల్పం గొప్పది

## - ఆర్డీవో శ్రీనివాసులు

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 21 ప్రభాతవార్త



సమాజంలో ఆకలితో అలమటిస్తున న్న నిరుపేదల ఆకలిని తీర్చాలన్న మంచి సంకల్పంతో సహాయం చేయాలన్న ఆలోచనతో ముందుకు వచ్చి హుజూర్‌నగర్ పట్టణంలో ఎండి.ముఖిత్ అయాన్ ఆధ్వర్యంలో పోలీస్‌స్టేషన్ పక్కన మా స్రె ్పడింగ్ స్మైల్ ్స సహాయ సేవా కేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని, గొప్ప ఆలోచనఅని ఆర్డీవో శ్రీనివాసులు అన్నారు.



గురువారం పట్టణంలోని పోలీస్‌స్టేషన్ సమీపంలో ఈ కేంద్రాన్ని హుజూర్‌నగర్ ఆర్డీవో ప్రారంభించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేవాదృక్పథంతో ఉండి సహాయ కార్య క్రమాలు చేపట్టాలన్నారు. కేంద్రం నిర్వాహకులు ముఖిత్ అయాన్ మాట్లాడుతూ ఈ కేంద్రం వద్ద మీకు ఉపయోగపడే వస్తువులను తీసుకెళ ్లండి, ఉపయోగం లేని వస్తువులను ఇక్కడ పెటి ్ట వెళ్లండి (మిగిలిపోయిన భోజనం, పండ్లు, కూరగాయలు, కోడిగుడ్లు, పాలు, బేకరీ ఐటమ్స్ చెప్పులు, బట్టలు, వాటర్‌బాటిల్స్, దుప్పట్లు ఇతరత్రా లాంటివి ఏవైనా ఇక్కడ పెట్టవచ్చు, తీసుకెళ్లవచ్చు అని తెలిపారు. ఈ కార్య క్రమంలో తహసిల్దార్ నాగార్జునరెడ్డి,ఏఎస్ఐ బలరాంరెడ్డి, నిర్వాహక సభ్యులు చొప్పరి ఎర్రయ్య, షేక్ అయూబ్, ఎండి.షారూక్‌ఖాన్, ఇమ్రాన్, సమీర్, జలేందర్, సలీంలు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ విస్తృత దాడులు

## 4 కేసులు నమోదు

## రెండు ద్విచక్ర వాహనాలు సీజ్

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 21 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ ఎక్సైజ్‌స్టేషన్ పరిధిలో పలు గ్రామాలలో విస్తృత దాడులు నిర్వహించి నాలుగు కేసులు నమోదు చేసినట్లు ఎకై ్సజ్ సిఐ నాగార్జునరెడ్డి గురువారం తెలిపారు. సిఐ నాగార్జునరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కొత్త తండాకు చెందిన బాణోతు బాలాను10లీటర్ల సారాతోపాటు సారా తరలిస్తున్న హోండా గ్లామర్ బండిని సీజ్ చేయడం జరిగిందన్నారు. అలాగే గరిడేపల్లి మండలం మంగాపురం తండాకు చెందిన ధరావత్ సక్యా సారా తరలిస్తుండగా 6 లీటర్ల సారాతోపాటు హోండా డ్రీమ్‌నియో బైక్‌ని సీజ్ చేసి అతనిపై కేసు నమోదు చేశామన్నారు. అలాగే సుల్తాన్‌పూర్‌తండాకు చెందిన అజ్మీరా హుస్సేన్ ఇంటినుండి 5 లీటర్ల సారాతో పాటు 400 లీటర్ల బెల్లం పానకంను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అలాగే మఠంపల్లి మండలకేంద్రంలో నాటుసారా అమ్ముతున్న బాణోతు



జ్యోతి ఇంటినుండి 6 లీటర్ల సారా స్వాధీనం చేసుకొని ఆమెపై కేసు నమోదు చేశామన్నారు. హుజూర్‌నగర్ ఎక్సైజ్‌స్టేషన్ పరిధిలో నాటుసారా సరఫరా అమ ్మకాలు చేయరాదని, అలా చేసే వారిపై విస్తృతదాడులు చేస్తున్నామని తెలిపారు. దాడులో ్ల ఎస్ఐలు జగన్‌మోహన్‌రెడ్డి, గోవర్ధన్, సిబ్బంది ధనుంజయ్, నరేష్, రవి, నాగరాజులు పాల్గొన్నారు.

# సరైన వైద్య చికిత్స తీసుకుంటే కుష్టు వ్యాధిని నయం చేయవచ్చు

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 21 ప్రభాతవార్త

సరైన వైద్య చికిత్స తీసుకుంటే కుష్టు వ్యాధిని నయం చేసుకోవచ్చని డిప్యూటీ పారామెడికల్ అధికారి మాతంగి సురేష్‌బాబు అన్నారు. కుష్టు వ్యాధి నివారణ ఉత్స వాలలో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ ఈనెల 11నుండి 24వరకు ఇంటింటా సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గురువారం హుజూర్‌నగర్ పట్టణంలో కుష్టు వ్యాధిసర్వే జరుగుతున్న తీరును పరిశీలించి ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు ఆశా కార్యకర్తలు 20 ఇళ్లను దర్శించి చర ్మం మొద్దుబారటం, రాగిరంగు ఆకారంలో స్పర్శ లేని మచ్చలను గుర్తించి పరీక్షల అనంతరం అలాంటి వారికి బహుళ ఔషధ చికిత్స ద్వారా చికిత్స మందులు అందిస్తున్నట్లు తెలిపారు. కుష్టు వ్యాధిని సరైన చికిత్స తీసుకుంటే స్వల్పకాలంలో పూర్తిగా నయం చేయవచ ్చని



తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇందిరాల రామకృష్ణ, ఆశ, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్‌నగర్ నుండి షిర్డీ వరకు భక్తుల పాదయాత్ర

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 21 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని సాయిబాబా దేవాలయం నుండి మహారాష్ట్రలోని షిర్డీ సాయిబాబా దేవాలయం వరకు హుజూర్‌నగర్ ప్రాంతానికి చెందిన పలువురు భక్తులు పాదయాత్ర చేపట్టారు. గురువారం హుజూర్‌నగర్‌లోని సాయిబాబా దేవాలయంలో భక్తులు పూజలు చేసిన అనంతరం షిర్డీ సాయి భక్తుల యాత్రను ఆలయ కమిటి చైర్మన్ త్రిపురమల్ల అంజయ్య, ప్రధాన కార్యదర్శి ఒరుగంటి నాగేశ్వరరావు, రాష్ట్ర మిల్లర్ ్స అసోసియేషన్ ఉపాధ్యక్షులు గజ్జి ప్రభాకర్ గుప్త, ఆర్యవైశ ్య సంఘనాయకులు ఊదర వెంకయ్యలు ప్రారంభించి మాట్లాడారు. సుమారు 25రోజులపాటు కాలినడకన 20మంది భక్తులు షిర్డీకి చేరుకుంటారని తెలిపారు. షిర్డీ సాయి అనుగ్రహంతో వీరి పాదయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాగలక్ష్మి, తమ్మన సుజాత, మీసాల కిరణ్, భాస్కర్, సతీష్, విజయ్‌కుమార్, గోవిందరావు, భాగ్యలక్ష్మి, కృష్ణకుమారి, ఉపేందర్, రాము, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.






# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మఠంపల్లి మార్చి 21 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శా స్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చె ెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మి నర్సి ంహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నేరేడుచర్లటౌన్ మార్చి 21 ప్రభాతవార్త

మండలంలోని ముకుందాపురం 33/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో 11 కెవి ముకుందాపురం ఫీడర్ కింద చెట్ల కొమ్మలను తొలగించే కార్యక్రమంలో భాగంగా ఈనెల 22న విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ పందిరి శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9గం. నుం డి మధ్యాహ్నం 12 గం.వరకు ఫీడర్ పరిధిలోని గృహ మరియు వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నందున రైతులు, వినియోగదారులు సహకరించాలని కోరారు.

# గుంతలమయమైన రహదారి

నేరేడుచర్లటౌన్ మార్చి 21 ప్రభాతవార్త



నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని కమలానగర్ రహదారి గుంతలమయమై అధ్వాన్నస్థితికి చేరుకోవడంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ ్బందులకు గురవుతున్నారు. శాంతినగర్ నుండి కమలానగర్ వరకు అడుగడుగునా రహదారి గుంతలమయమైంది. ఈ రహదారి గుండానేరేడుచర్ల ముని ్సపాల్టీ ప్రజలు, ప్రయాణీకులు కాకుండా మండలంలోని పెంచికల్‌దిన్న, కల్లూరు, ముకుందాపురం, దాచారం, మేడారం, బ్కయ్యగూడెం, ఫత్తేపురం తదితర గ్రామాల ప్రజలు ప్రతినిత్యం మండలకేంద్రమైననేరేడుచర్లకు, ఇతర ప్రాంతాలకు ఈ రహదారి గుండా ప్రయాణిస్తుంటారు. అడుగడుగునా గుంతలమయం కావడంతో ద్విచక్ర వాహనచోదకులు, భారీ వాహనచోదకులు, పాదచారులతోపాటు వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ రహదారి మరమ ్మతులు చేసి ప్రజల ఇబ్బందులు తొలగించాలని కోరుతున్నారు.

# గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలి

## -సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు

మోత్కూరు ప్రభాతవార్త: గత నాలుగు నెలలుగా వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్న, పంచాయతీ కార్మికులకు వెంటనే వేతనాలు చెల్లించాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన మోత్కూరులో ప్రతికా ప్రతినిధులతో మాట్లాడుతూ.. ప్రభుత్వం మారితే బ్రతుకులు మారుతాయని గ్రామపంచాయతీ కార్మికులు ఆశించారని, కానీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి, పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించి, ప్రభుత్వ జీవో ప్రకారం వేతనాలు ప్రతినెల చెల్లించాలని, కారోబార్, బిల్ కలెక్టర్‌లను



అర్హతను బట్టి, కార్యదర్శులుగా, సహాయ కార్యదర్శులుగా, నియమిస్తూ బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పానుగుల రమేష్, పిట్టల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీ మోటార్స్ షోరూమ్ సేవల అద్భుతం

మోత్కూర్ ప్రభాతవార్త: మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో శ్రీ లక్ష్మీ మోటార్స్ సంస్థ గత 14 సంవత్సరాల నుండి వినియోగదారులకు చేస్తున్న సేవలు చాలా అద్భుతంగా ఉన్నాయని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. బుధవారం చేనేత సహకార సంఘంలో రూ.99కే వాహనాలు సర్వీసింగ్ చేసి వాషింగ్ చేసి ఇవ్వడం చాలా అద్భుతమని, వినియోగదారులు ఉపయోగించుకొని లాభదాయకంగా వారి ఉపయోగపడుతున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. గత 14,15 సంవత్సరాల నుండి ఆర్థికంగా ఉన్న వారికి లేని వారికి పేద కుటుంబాలకు కూడా తక్కువ వడ్డీ రేటుకే వాహనాలనుస్తూ వారి దగ్గర డౌన్ పేమెంట్ లేకుండా వారి పథకంలో చేర్చుకొని వినియోగదార్ల సహకరిస్తున్నందుకు లక్ష్మీ మోటార్ మేనేజ్మెంట్ మెట్టు మంగేష్, మెట్టు



గణేష్కు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సంస్థ జిల్లా అధ్యక్షుడు గుర్రం లక్ష్మీనరసింహారెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు అవిశెట్టి హవిలిమల్లు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండం రామచంద్ర గౌడ్, చేనేత సహకారం రాష్ట్ర సభ్యులు లక్ష్మీనారాయణ, వెంట నాగేష్, శ్రీ లక్ష్మి షో రూమ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎండిపోయిన పోలాలకు నష్టపరిహారం చెల్లించాలి

## -పాదూరి గోవర్ధని శశిధర్ రెడ్డి

వేములపల్లి ప్రభాతవార్త: మండలంలో బోర్లు, కాలువ కింద ఎండిపోయిన పొలాలకి ఎకరానికి 30 వేలు నష్ట పరిహారం చెల్లించాలని వేములపల్లి మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు గోవర్ధని, సీపీఎం మండల కార్యదర్శి పాదూరి శశిధర్ రెడ్డిలు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ.. రైతులు అరుగాలం



కష్టపడి పండించిన ధాన్యానికి మద్దతు ధర కల్పించాలని, రైస్ మిల్లుల దోపిడీని అరికట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. మండలంలో వందల ఎకరాలలో పొలాలు నీరులేక ఎండిపోయి రైతాంగం కనీస పెట్టుబడులు రాక రైతులు లబో దిబోమని మొత్తుకుంటున్నారని, నీరందకెండిపోయిన ప్రతి ఎకరాకు రూ.30వేలు పంట నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని కోరారు.

# గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

మాడ్గులపల్లి ప్రభాతవార్త: గర్భిణులు బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ దామరచర్ల ప్రాజెక్టు ఆగా మోత్కూర్ సెక్టార్ సూపర్ వైజర్ పరిమి రజిని అన్నారు. గురువారం మాడ్గులపల్లి మండలం పాములపాడు-2 అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణపక్షం కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. చిన్నారులు సంపూర్ణ ఆరోగ్యంగా ఎదగాలంటే పోషకాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని అన్నారు. మూడేళ్లలోపు పిల్లల్లో శారీరక మానసిక ఎదుగుదలపై అవగాహన కల్పించి తీసుకోవాల్సిన పోషకాహారం చిరుధాన్యాల వలన కలిగే ప్రయోజనాలు గురించి గర్భిణులు బాలింతలకు



అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనంద్‌కుమార్, ఉపాధ్యాయులు నాగయ్య, కృష్ణ, అంగన్వాడీ టీచర్లు యాతం లలిత, కుర్రి లక్ష్మీ, కుర్రి జయమ్మ, ఆయాలు వసంత నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో మృతి చెందిన మహిళా కుటుంబ సభ్యులను పరామర్శించిన చామల


అడ్డగూడూరు ప్రభాతవార్త: మండలంలోని జానకిపురం గ్రామానికి చెందిన బోనాల లక్ష్మి ఇటీవల తన పొలంలో వ్యవసాయ పనులు చేస్తూ ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి మృతి చెందింది. గురువారం ఆమె దశ దినకర్మకు టీపీసీసీ ఉపాధ్యక్షులు చామల కిరణ్‌కుమార్ రెడ్డి హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ సంఘటన చోటు చేసుకోవడం దురదృష్టకరమన్నారు. ప్రభుత్వం విద్యుత్ శాఖ నుంచి రావాల్సిన నష్టపరిహారం త్వరగా వచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు. భవిష్యత్తులో పిల్లల చదువుల కోసం అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మొర్రి బాలమ్మ, కాంగ్రెస్ నాయకులు కొప్పుల నిరంజన్ రెడ్డి, నిమ్మనగోటి జోజీ, పర్రెపాటి యుగంధర్, గ్రామ



శాఖ అధ్యక్షుడు ననుబోతు సమ్మయ్య, అంబటి సమ్మయ్య, బోనాల నరేష్, సతీష్ రెడ్డి, మొర్రి శ్రీనివాస్, గద్దగోటి రవి లలిత, గూడేపు నాగరాజు, చెడె మహేందర్, సూరారం నవీన్, మందుల సోమన్న తదితరులు పాల్గొన్నారు.

# వైన్స్ షాపుల్లో స్టాకులను పరిశీలించిన ఎక్సైజ్ సీఐ మల్లయ్య

శాలిగౌరారం ప్రభాతవార్త: ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో నకిరేకల్ సర్కిల్ పరిధిలోని మండలాల్లో ఉన్న వైన్ షాపులలో మద్యం స్టాకులను పరిశీలిస్తూ ఉన్న ఎక్సైజ్ సీఐ మల్లయ్య, ఎస్సై భాను ప్రకాష్, కానిస్టేబుల్, వాటి యొక్క రికార్డులను ఏ రోజుకు ఆ రోజు ఈఎస్‌కు అప్డేట్ చేస్తున్నారు.






# మహిళలు ఆర్థికంగా ఎదగాలి

రామన్నపేట, మార్చి21 ప్రభాతవార్త



ప్రస్తుత సమాజంలో మహిళలు ఆర్థికంగా ఎదగాలని సింగిల్‌విండో డైరెక్టర్ కల్లూరి సైదమ్మనగేష్ సూచించారు. మండలంలోని పల్లివాడ గ్రామంలో న్యాక్ సంస్థవారు మహిళలకు ఏర్పాటు చేసిన కుట్టుమిషన్ శిక్షణా శిబిరంలో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు గురువారం సైదమ్మ కత్తెర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఇలాంటి శిక్షణా శిబిరాలను సద్వినియోగం చేసుకుని ఆర్థిక అవసరాలను మెరుగు పరుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచి కల్లూరి నగేష్, న్యాక్‌సంస్థ శిక్షకురాలు నవ్య, పావిరాల మత్స్యగిరి, బైకాని నర్సద, జనపాల లక్ష్మణ్, గట్టు నరసింహా, నాంపల్లి ఉషారాణి, కల్లూరి మాధవి, మల్లెపాక వసంత, శ్రీలక్ష్మి, నికిత, పూజ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి చామల పరామర్శ

మోత్కూర్ ప్రభాతవార్త:



మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్త నేవూరి మహిపాల్ రెడ్డి ఇటీవల మృతి చెందగా గురువారం టీపీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. మహిపాల్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తల్లిదండ్రులు నేవూరి నర్సి రెడ్డి, మయమ్మలను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పర్రెపాటి యుగంధర్, బీసు శ్రీకాంత్, మండల అధ్యక్షులు వంగాల సత్యనారాయణ, కౌన్సిలర్ మలిపెద్ది రజిత, నాయకులు మలిపెద్ది మల్లారెడ్డి, కారుపోతుల వెంకట్, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, అన్ రెడ్డి సంజీవ రెడ్డి, మొగుళ్ల వెంకట్ రెడ్డి, మలిపెద్ది శ్రీకాంత్ రెడ్డి, గుగ్గిళ్ల రాజు, మదారి ప్రశాంత్ రెడ్డి, పంగ వెంకన్న, చిర్రగూడూరు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు రక్తదాన శిబిరం

మోత్కూర్ ప్రభాతవార్త: మోత్కూర్‌కు చెందిన శ్రీ లక్ష్మీ మోటార్స్ వారు 15వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న మెగా సర్వీస్, ఎక్స్చేంజ్ కార్నివాల్ కార్యక్రమంలో శుక్రవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు శ్రీ లక్ష్మీ మోటార్స్ అధినేత మెట్టు మంగేష్, రెడ్ క్రాస్ మోత్కూరు మండల అధ్యక్షుడు ఓ.సత్యనాథ్ తెలిపారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడారు. యువకులు, ఉత్సాహవంతులు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని, ఆపదలో ఉన్న వారిని రక్షించేందుకు రక్తదానం అందరూ చేయాలని కోరారు.

## సింగం నరేష్ కుటుంబాన్ని ఓదార్చిన తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రటరీ గాజుల సుకన్య

*నకిరేకల్, మార్చి 21, ప్రభాతవార్త:-*



నకిరేకల్ మండలం కడపర్తి గ్రామానికి చెందిన సింగం రాములు కుమారుడు సింగం నరేష్ నిన్న సాయంత్రం ఇనునాముల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి కుటుంబ సభ్యులను ఓదార్చిన తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మరియు నకిరేకల్ పట్టణ 4వ వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్, కేతేపల్లి మండల పిఏసి చైర్మన్ బోళ్ళ వెంకట్ రెడ్డి, కేతేపల్లి ఎంపిపి పేరుమళ్ళ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా కొనసాగుతున్న తనిఖీలు

### పట్టుబడుతున్న నగదు

**నార్కట్‌పల్లి, మార్చి 21 ప్రభాతవార్త**



పార్లమెంటు జనర్ ఎలక్షన్ 2024 కోడ్ అమలులో ఉన్న సందర్భంగా మండల కేంద్రంలో వాహనాలను విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు స్థానిక పోలీసులు. తనిఖీలలో భాగంగా ఎలాంటి ఆధారాలు లేకుండా ఒక వ్యక్తి వద్ద పది లక్షల రూపాయలు దొరికినట్లుగా స్థానిక ఎస్సై అంతిరెడ్డి తెలిపారు. కేసు నమోదు చేసుకుని డబ్బును పట్టుబడి చేసినట్లు ఆయన తెలిపారు.

## వెంకన్న కుటుంబాన్ని పరామర్శించిన టీపీసీసీ ఉపాధ్యక్షుడు

*తిరుమలగిరి, మార్చి 21, ప్రభాతవార్త:-*



తిరుమలగిరి మండలంలోని గుండెపురి గ్రామంలో పాలకుర్తి వెంకన్న గీత కార్మికుడు ఇటీవల ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుండి పడి మరణించగా వారి కుటుంబ సభ్యులును పరామర్శించి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన టీపీసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామల కిరణ్ కుమార్ రెడ్డి మరియు ఆయనతోపాటు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు పాలకుర్తి రాజయ్య మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు ఎల్సాజు నరేష్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జుమ్మిలల్ తిరుమలగిరి మున్సిపాలిటీ అద్యక్షులు పేరాల వీరేష్ ఎన్ఎస్‌యుఐ జిల్లా అద్యక్షుడు కందుకూరి అంబేద్కర్ తుంగతుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అద్యక్షులు వేల్పుల రమేష్ పర్రెపటి యుగెందెర్ చెడే మహేందర్ మండల యూత్ కాంగ్రెస్ అద్యక్షులు కుర్ర శ్రీనివాస్ యూదవ్ గ్రామశాఖ అద్యక్షులు బొడ్డు బాలకృష్ణ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి టీకాను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

*తుంగతుర్తి, మార్చి 21 ప్రభాతవార్త:*

పశువులలో వచ్చే గాలికుంటు వ్యాధి టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ రవి ప్రసాద్ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో పశువులకు గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రతి రైతు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయించుకోవాలని లేనిపక్షంలో పశువులు మరణించే ప్రమాదం ఉందన్నారు. పాలిచ్చే పశువుల్లో టీకాలు వేయించినట్లయితే పాల దిగుబడి పూర్తి పడిపోయే అవకాశం ఉందన్నారు. సూడి కట్టిన పశువులు గాలికుంటు వ్యాధి సోకినట్లయితే కడుపులో దూడలు చనిపోయే ప్రమాదం ఉందన్నారు. ఈ మేరకు 197 పశువులు టీకాలు వేసినట్లు తెలిపారు. అదేవిధంగా ఇట్టి టీకా కార్యక్రమం వచ్చే నెల 14వరకు కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సహాయకులు సుష్మ, బుచ్చిబాబు, మహేష్, రైతులు ఫజారుద్దీన్, రాజు, వీరయ్య, వెంకన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన జగదీష్ రెడ్డి

*నాగారం, మార్చి 21, ప్రభాతవార్త:-*



మండల కేంద్రానికి చెందిన ఎంపీపీ కూరం మణి వెంకన్న కూతురు నిధి ప్రియ జన్మదినం సందర్భంగా మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీష్ రెడ్డిని కలవగా చిన్నారిని ఆశీర్వదించి కేక్ కట్ చేశారు. అనంతరం చిన్నారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మణిమాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు అంబయ్య సత్తయ్య సోమయ్య రాములు మల్లేష్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ ప్రవేశం చేసిన సీతారామచంద్ర స్వామీ

*నాగారం, మార్చి 21, ప్రభాతవార్త:-*



తెలంగాణ రాష్ట్రంలో రెండో భద్రాద్రిగా కొలువైన శ్రీశ్రీశ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం నాగారం మండలం పనిగిరి గ్రామంలో బ్రహ్మోత్సవంలో బాగంగా మొదటి రోజు గ్రామస్తులంతా మంగళ హారతులతో, డప్పు వాయిద్యాలతో గ్రామ పురావిదుల గుండా సీతారామ చంద్రస్వాముల వార్ల ఆలయ ప్రవేశం చేయుట కార్యమ్రాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో దేవాలయ ధర్మాదాయ చైర్మన్ గట్టు లక్ష్మీకాంత్ (నర్సింహారావు) వైస్ చైర్మన్ కల్లెట్ల పల్లి సోమయ్య, యాదగిరి, బిక్షం, నాగమణి, శంకరయ్య, రవీందర్ ఆచార్యులు మరియు పాల్గొన్నారు.

## చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు

*తిరుమలగిరి, మార్చి 21, ప్రభాతవార్త:-*



తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని ఈదుల పరేతండా వద్ద ఏర్పాటు చేసిన ఎన్నికల చెక్‌పోస్టు వద్ద వాహనాలను గురువారం నాడు డిప్యూటీ తాహశీల్దార్ జూన్ మహ్మద్ ఆయనతోపాటు పోలీసులు హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య లక్ష్మన్ వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎలాంటి అక్రమ రవాణాలు జరగకుండా తనిఖీలు చేస్తున్నారు.

## కలెక్టర్‌ను కలిసిన ఐపీఎస్ అధికారి

*వరంగల్ కలెక్టరేట్, మార్చి 21 ప్రభాతవార్త :*



వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు అటాచ్మెంట్ అయిన 2020 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అంకిత్ కుమార్ గురువారం జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్యను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందచేశారు. ఈసందర్భంగా కలెక్టర్ ఐపీఎస్ అధికారికి శుభాకాంక్షలు తెలియచేశారు.

## నేడు మంత్రి సీతక్క పర్యటన

*ప్రభాతవార్త కన్నాయిగూడెం మార్చి 22*

కన్నాయిగూడెం మండలంలలో శుక్రవారం రోజునా తెలంగాణ రాష్ట్ర పంచాయితి రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ పర్యటించనున్నారని కాంగ్రేస్ పార్టి మండల అధ్యక్షుడు యం డి అప్సర్‌పాష తెలిపారు. మండలంలోని కాంగ్రేస్ పార్టి కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, అధిక సంఖ్యాలో పాల్గోనాలని పిలుపునిచ్చారు

## శివయ్యకు సూర్య కిరణాభిషేకం

*గూడూరు, మార్చి 21, ప్రభాతవార్త*



గూడూరులోని సనాతన శివాలయంలో గురువారం అధ్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. నిత్యం భక్తుల నుండి అనేక అబి ,షేకాలు చేయించుకునే శివయ్యకు సాక్షాత్తు ఆ సూర్య భగవానుడే తన లేత కిరణా లతో అభిషేకం చేసాడు. ఈ దృశ్యం ఆలయ పూజారులను, భక్తులను భక్తి పార వశ్యంతో పులకింపజేసింది. శివ పార్వతులు విగ్రహాల రూపంలో భక్తులకు దర్శనమిచ్చే ఈ అరుదైన శివాలయంలో ఇలాంటి అరుదైన సంఘటనలు మరింత ప్రత్యేకతను సంతరించుకుంటున్నాయి. ఈనెల 8న శివరాత్రి సందర్భంగా ఆలయంలో ఘనంగా ఉత్సవాలు జరిగిన కొద్ది రోజులకే ఈ పవిత్ర దృశ్యం చోటు చేసుకోవడం భక్తులను ఆనంద పరవశులను చేసింది. గురువారం ఉదయమే భానుడి లేత కిరణాలు ఆలయ ప్రధాన ద్వారం గుండా నంది విగ్రహాన్ని దాటుకుంటూ ఎదురుగా ఉన ్న గర్భగుడిలోని శివలింగంపై ప్రసరించాయి. కొద్ది సేపు ఈ అద్భుత ఘట్టంతో శివలింగం తళతళా మెరిసిపోయింది. ఉదయం వేళ పూజలకై విచ్చేసిన ఆలయ పూజారితో పాటు పలువురు భక్తులు ఈ దృశ్యాన్ని వీక్షించి శివయ్య ముందు భక్తితో మోకరిల్లారు.

## తీరు మార్చుకోవాలని డిపివోపై కలెక్టర్ అగ్రహం

### సమావేశం నుండి వెళ్లిపోవాలని ఆదేశం

### సమీక్షా సమావేశం నుండి విష్క్రమించిన డీపీవో

*వాజేడు, మార్చి 21, ప్రభాతవార్త:*





ములుగు జిల్లా పంచాయతీ అధికారి స్వరూప తీరు మార్చుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వాజేడు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి డిపివో స్వరూప వైఖరిపై అగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలోనే ఓ ఐఏఎస్ పేరు చెప్పి పంచాయతీ కార్యదర్శుల వద్ద నుండి డబ్బులు వసూళ్లు చేయడం సరైంది కాదని పద్దతి మార్చుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. తక్షణమే తన సమీక్షా సమావేశం నుండి వెళ్లి పోవాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాలతో పాలుబోని డీపీవో స్వరూప అక్కడి నుండి బయటకు వెళ్లిపోయారు. పంచాయతీ కార్యదర్శులు అవినీతికి పాల్పడి అధికారులకు ముడుపులకు చెల్లిస్తే చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు.

## వార్త కథనానికి స్పందన

### - ఆలయానికి సీసీకెమెరాలు ఏర్పాటు చేయాలని ఏఓకి ఆదేశాలు జారీ

### -దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ సునీత

*వరంగల్ కలెక్టరేట్, మార్చి 21 ప్రభాతవార్త :*

వరంగల్ నగరంలోని మట్టెవాడలో భోగేశ్వర ఆలయ భద్రతకోసం సీసీకెమెరా ఏర్పాటు చేయగా ఆలయ ఏవో తన సిబ్బందితో సీసీకెమెరాకు సంబంధించి వైర్లు కట్‌చేయడం జరిగిందని "వార్త దినపత్రికలో" ప్రచురించగా దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ సునీత వెంటనే వార్తకు స్పందించి ఆలయ భద్రతకోసం సీసీకెమెరాలు ఏర్పాటు చేయాలని ఆలయ ఈవోకు ఆదేశాలు జారీచేయడం జరిగింది. అనంతరం ఆలయ భద్రతకోసం ఈ నాలుగు సంవత్సరాలు సీసీకెమెరా ఏర్పాటు చేసి తనవంతు కృషి చేసినందుకు ప్రవీణ్‌సింగ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## పట్టుకున్న నగదు, ఇతర వస్తువులను విడుదల చేసేందుకు జిల్లా స్థాయి గ్రీవెన్స్ కమిటీని ఏర్పాటు

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండగే



భువనగిరి ప్రభాతవార్త: ఎన్నికల నిబంధనల మేరకు తనిఖీలలో స్వాధీనం చేసుకున్న నగదు, ఇతర వస్తువులను పరిశీలించి విడుదల చేసేందుకు జిల్లా స్థాయి గ్రీవెన్స్ కమిటీని ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండగే గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. లోకసభ సాధారణ ఎన్నికలు 2024 దృష్ట్యా ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోనికి వచ్చినందున జిల్లాలో పోలీసు, ఫ్లయింగ్ స్క్వాడ్స్ టీములు, స్టాటిస్టికల్ సర్వైలెన్స్ టీములు తనిఖీలలో స్వాధీనం చేసుకున్న రూ.50వేలు మించి నగదు, ఇతర వస్తువులను పరిశీలించి విడుదల చేసేందుకు జిల్లా స్థాయి గ్రీవెన్స్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. స్వాధీనం చేసుకున్న నగదు, వస్తువులను విడుదల చేసేందుకు వచ్చిన ఫిర్యాదులు, దరఖాస్తులను జిల్లా కలెక్టరేటు కార్యాలయం రెండవ ఫ్లోర్‌లోని 28వ రూమ్ నెంబరులో ఉన్న కమిటీ కన్వీనర్, జనరల్ మేనేజర్, జిల్లా పరిశ్రమల కేంద్రం కార్యాలయంలో గ్రీవెన్స్ కమిటీ పరిశీలిస్తుందని, ఆధారాలు లేకుండా ఎక్కువ మొత్తంలో నగదు తీసుకెళ్లవద్దని, అలా దొరికిన నగదును సీజ్ చేసి డిపాజిట్ చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికలకు సంబంధం లేదని సరైన ఆధారాలు చూపితే తిరిగి ఇచ్చేస్తారని, అత్యవసరమైన వైద్యం, కళాశాల ఫీజులు, వ్యాపారం, వివాహం, ఇతర అవసరాలకు తీసుకెళ్లేవారు సరైన పత్రాలతో నగదు తీసుకెళ్లాలని సూచించారు. ఆధారాలు లేక సీజ్ అయిన నగదు విషయమై అప్పీలు చేసుకునేందుకు సరైన ఆధారాలతో దరఖాస్తు చేసుకోవడానికి గ్రీవెన్స్ కమిటీ కన్వీనర్ జె.రాజేశ్వర్ రెడ్డి సెల్ నెంబర్ 9848156183కు సంప్రదించాలని తెలిపారు.

## పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ



మూడో అంతస్తులో పరీక్షా కేంద్రాలు పెట్టడంపై కలెక్టర్ ఆగ్రహం

జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

ప్రభాతవార్త సూర్యాపేట: సూర్యాపేట పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్‌లోని పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు ఆకస్మింగా పరిశీలించారు. గురువారం పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. అక్కడ విద్యార్థులకు ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించి, మూడవ అంతస్తులు పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు. మూడవ అంతస్తులో పరీక్ష కేంద్రాలను పెట్టడం వల్ల కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులు పరీక్ష రాయటానికి మూడంతస్తుల ఎక్కి రావటం వలన విద్యార్థులు అలసటపాలవుతారని, ఇలాంటి పొరపాట్లు మరల చేయవద్దని, ఇన్చార్జి డిఈఓ శైలజను ఆదేశించారు. ప్రతి ఒక్కరిని తనిఖీ చేసి పరీక్ష కేంద్రానికి పంపాలని, సెల్‌ఫోన్ ఎవరు తీసుకొని రావద్దని కలెక్టర్ సూచించారు. గురువారం జరిగిన ఇంగ్లీషు పరీక్షకు 179 మందికి గాను 179 మంది హాజరయ్యారని, చీఫ్ సూపరింటెంట్ తబిత కలెక్టర్‌కు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఇంచార్జి ఎంఈఓ శైలజ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో త్రాగునీటి ఎద్దడి నివారణకు పటిష్ట చర్యలు చేపట్టండి

వేగవంతంగా అప్రోచ్ కెనాల్ పనుల పూర్తితో శనివారం త్రాగునీటి సరఫరా

ఇంజనీర్లకు దిశానిర్దేశం

జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్




ప్రభాతవార్త సూర్యాపేట: జిల్లాలో ఎక్కడ కూడా త్రాగునీటి ఎద్దడి కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని వెబెక్స్ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో నీటి ఎద్దడిని గుర్తించి తగు చర్యలకై నివేదిక అందించాలని కలెక్టర్ సూచించారు. త్రాగునీరు అయ్యే పైపులు ఎవరైనా పగలకొట్టడం జరిగితే పరిశీలన చేసి అట్టి వారు పై కేసులు నమోదు చేయాలని సూచించారు. పాలేరులో ఇంటెక్ వెల్‌కి నీరు అందకపోవడంతో అప్రోచ్ కెనాల్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓలు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, మిషన్ భగీరథ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా సరిహద్దు వెంట పటిష్ట నిఘా ఉంచాలి

కేసుల దర్యాప్తులో టెక్నికల్ ఆధారాలు సేకరించాలి

సూర్యాపేట జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే



ప్రభాతవార్త సూర్యాపేట: జిల్లా పోలీసు కార్యాలయం నందు గురువారం అదనపు ఎస్పి నాగేశ్వరరావుతో కలిసి జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే కోదాడ సబ్ డివిజన్ పోలీసు అధికారులతో నెలవారీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెండింగ్ కేసులు వేగంగా దర్యాప్తు చేసి ఛార్జ్ షీట్ త్వరగా కోర్టులకు పంపించాలి, ఎన్ఫోర్స్‌మెంట్ పటిష్టంగా చేయాలి, కేసు ఆధారాలుగా టెక్నికల్ ఆధారాలను రికార్డ్ చేసుకోవాలి, దొంగతనం కేసులు త్వరగా ఛేదించాలి ఎస్పీ అధికారులకు సూచించారు. గంజాయి కేసుల నమోదు, సైబర్ నేరాల నమోదు రికవరీలలో ప్రణాళిక ప్రకారం పని చేయాలని తెలిపారు. సైబర్ మోసాల పట్ల ప్రజలను చైతన్య పరచాలి అన్నారు. ఈ సమావేశంలో కోదాడ సబ్ డివిజన్ డిఎస్పి శ్రీధర్ రెడ్డి, డిసిఆర్బి డిఎస్పి మట్టయ్య, సైబర్ సెక్యూరిటీ డీఎస్పి శ్రీనివాసరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ పాండరి, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ జితేందర్ రెడ్డి, సిఐలు చరమంద రాజు, రజిత రెడ్డి, రాము, రామకృష్ణారెడ్డి, లక్ష్మీనారాయణ, డిసిఆర్బిఐటి కోర్ ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఎన్నికలు సజావుగా జరిగే విధంగా బాధ్యతలు నిర్వహించాలి

నార్కట్‌పల్లి, మార్చి 21 ప్రభాతవార్త

రానున్న పార్లమెంటు ఎన్నికలలో అధికారులు తమ యొక్క విధులను సక్రమంగా నిర్వహించి ఎన్నికలు సజావుగా జరిగేవిధంగా బాధ్యతల్ని పూర్తి చేయాలని నకిరేకల్ సెగ్మెంట్ ఏఆర్ఓ మరియు అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) టి.పూర్ణచంద్ర సూచించారు. గురువారం నార్కట్‌పల్లి మండలంలోని ఎంపిడిఓ కార్యాలయంలో నకిరేకల్ నియోజకవర్గంలోని అందరూ తహాశిల్దార్లు, ఎంపిడీఓలు మరియు సెక్టర్ ఆఫీసర్లకు రాబోయే లోకసభ ఎన్నికలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా సెక్టార్ ఆఫీసులకు తగు సూచనలు మరియు విధులు గురించి తెలిపారు. ఎన్నికల నిర్వహణలో అధికారుల విధులు చాలా కీలకమని అందుకు ప్రతీది చాలా జాగ్రత్తగా పరిశీలించి వారి విధులను నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం ఈవిఎంలపై అవగాహన కల్పించారు. సదస్సులో ఇద్దరు మాస్టర్ ట్రైనర్స్ అధికారులకు ఎన్నికల విధులకు సంబంధించి పిపిటి ద్వారా అవగాహన కల్పించారు. సదస్సులో నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని అందరు అధికారులు పాల్గొన్నారు.

## అలరించిన దుర్యోధనుని ఏకపాత్రాభినయ ప్రదర్శన



మఠంపల్లి మార్చి 21 ప్రభాతవార్త: మున్నంగి భాస్కర్‌రావు 83వ జయంతిని పురస్కరించుకొని హైదరాబాద్‌లోని త్యాగరాయ గానసభ మెయిన్ హాల్ నందు శివాని ఆర్ట్స్ అసోసియేషన్, వైఎస్ఆర్ స్ఫూర్తి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్తంగా నిర్వహించిన శ్రీమున్నంగి భాస్కర్‌రావు పురస్కార మహోత్సవ కార్యక్రమంలో మండలకేంద్రానికి చెందిన సీనియర్ కళాకారుడు గుంటి పిచ్చయ్య ప్రదర్శించిన దుర్యోధనుని ఏకపాత్రాభినయ ప్రదర్శన పలువురిని అలరించింది. శ్రీమతి నాగరాణి, గుంటి పిచ్చయ్య ప్రదర్శించిన నృత్య ప్రదర్శనతోపాటు రాష్ట్రంలోని వివిధ కళాకారులు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. గత మూడు దశాబ్దాలుగా సామాజిక, సాంస్కృతిక సాహిత్య కళారంగానికి పిచ్చయ్య అందజేస్తున్న విశిష్ట సేవలను గుర్తించి ప్రతిభ పురస్కారాన్ని సినిమా డైరెక్టర్ ఎ.రాజశేఖర్ చేతుల మీదుగా అయనకు అందజేశారు. శాలువాతో ఘనంగా సత్కరించి మెమెంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ రంగస్థలనటుడు పి.వి.రంగయ్య, హోప్ స్వచ్ఛంద సేవాసమితి, సింధు ఆర్ట్స్ అకాడమి వ్యవస్థాపక అధ్యక్షులు దైద వెంకన్న, అనిత, సీనియర్ జర్నలిస్ట్, గోల్డ్‌మెడలిస్ట్, గవర్నర్ అవార్డు గ్రహీత డాక్టర్ బంటు కృష్ణ, కందుకూరి యాదగిరి, విజయ్, గరిడేపల్లి వెంకట్, అమీర్‌ఖాన్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో సరంపేట మాజీ ఎంపిటిసి సింగం గిరి యాదవ్ మృతి

మరో ముగ్గురికి తీవ్ర గాయాలు

క్షతగాత్రులను యశోద ఆసుపత్రికి తరలింపు



మర్రిగూడ, 21మార్చి, ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదంలో మర్రిగూడ మండలం సరంపేట మాజీ ఎంపిటిసి సింగం గిరి మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మర్రిగూడ మండలం సరంపేట గ్రామ మాజీ ఎంపిటిసి సింగం గిరి యాదవ్ సొంత పని నిమిత్తం సదాశివపేట నుండి హైదరాబాద్‌కు కారులో బయలు దేరారు. ఈ క్రమంలో కారు ముందు వెళుతున్న లారీని వెనుకనుండి బలంగా ఢీకొనడంతో కారులో ప్రయాణిస్తున్న సింగం గిరియాదవ్(50) అక్కడిక్కడే మృతి చెందారు. కారులో ప్రయాణిస్తున్న మరో ముగ్గురు వ్యక్తులు శ్యాంసుందర్ గౌడ్, దత్తాత్రేయ, సుధాకర్‌లకు తీవ్రగాయాలు అయ్యాయి. పటాన్ చెరువు రింగ్ రోడ్డుపై ఈ ప్రమాదం చోటుచేసుకుంది. క్షతగ్రాతులను చికిత్స నిమిత్తం యశోధ ఆసుపత్రికి తరలించారు., మృతుడు గిరియాదవ్‌ను పోస్టుమార్టం నిమిత్తం పటాన్‌చెరువు ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. సంఘటనా స్థలానికి బిడిఎల్ బానూరు పోలీసులు చేరకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన కాంగ్రెస్ మండల నాయకులు:

కాగా గిరి కనీసం 30 సంవత్సరాలకు పైగా కాంగ్రెస్ సీనియర్ నాయకులుగా స్వర్గీయ గోవర్ధన్‌రెడ్డికి నమ్మిన బంటుగా, కాంగ్రెస్ పార్టీకి పని చేశారు. ఆయన మృతిపట్ల మండలంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, సరంపేట గ్రామస్తులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ సంతాపం ప్రకటించారు.